



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 3 మార్చి 2026


# మన సొమ్ముకు బ్యాంకులలో భద్రమేనా!



- 61 వేల రూపాయల నగదు మాయం..

- ఇంట్లో ఉంటే దొంగల పాలు..

- బ్యాంకులో ఉంటే సైబర్ నేరగాల సొత్తు..

- వివిధ యాప్‌ల ద్వారా బ్యాంకు ఖాతానుంచి డబ్బు మాయం

- ఖాతాదారుని ప్రమేయం లేకుండానే నొక్కేస్తున్న సైబర్ నేరగాళ్లు

- బ్యాంకు సిబ్బందిని ఏమి అని ప్రశ్నిస్తే ఫిర్యాదు ఇవ్వండి చూస్తాం

- లబోదిపో అంటున్న బాధితుడు

**బద్వేల్ మేజర్ న్యూస్:** ఆరుగాలం కష్టించి రూపాయి రూపాయి కూడ పెట్టుకొని బ్యాంకులలో దాచుకున్న సొమ్ము ఖాతాదారుని ప్రమేయం లేకుండానే దాదాపుగా 61 వేల రూపాయలుమాయమైపోతే ఎవరికి చెప్పుకోవాలి దిక్కుతోని స్థితిలో బ్యాంకు ఖాతాదారుడు. నాలుగు రూకలు సంపాదించుకొని ఇంట్లో దాచు కుంటే దొంగలు దోచుకుంటారుఅని భయం తాను సంపాదించుకున్న సొమ్మునుబ్యాంకు ఖాతాలో వేసుకుంటేతమ అనుమతి లేకుండానే సొమ్మును ఎవరు దొంగలించరు అనే భావనతో భద్రపరచుకుంటే ఖాతాదా రుని ప్రేమియం లేకుండానే నగదు మాయం కావడం పట్ల ఖాతాదారునికి ఆందోళనలో గురయ్యాడు. వివరాల్లోకెళితే బద్వేల్ పట్టణానికి చెందిన పూల వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్‌లో అకౌంట్ నెంబర్ 56920100389. తమ పేరుతో అకౌంట్‌ను ఓపెన్ చేసి తాను సంపాదించుకున్న కొంత నగదును బ్యాంక్ అకౌంట్లో భద్రపరచుకొనగా అతని బ్యాంక్ ఖాతా నుంచి అతని అనుమతి లేకుండా అదేవిధంగా ఖాతాదారుని సంతకాలు లేకుండానే పలురకాల యాప్ల ద్వారా తొమ్మి ది దఫాలుగా దాదాపుగా 61వేల రూపా యలు సైబర్ నేరగాలు సునాయా సంగా దొంగలించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై బ్యాంకు అధికారు లను తమ అనుమతి లేకుండానే నా బ్యాంకు ఖాతా నుంచి 61 వేల రూపాయలు నగదు బదిలీ కావడం పట్ల ఏమిటి మిగతా 2లో



# మహిళలు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

-అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల భారీ ర్యాలీ

-జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్.పీ

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో పోలీస్‌శాఖ మహిళలు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు.మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారోత్సవాలలో భాగంగా కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుండి సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకూ సోమవారం సాయంత్రం భారీ రాలి నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సెవెన్‌రోడ్స్ సర్కిల్ వద్ద మానవ హారం నిర్మించి మహిళా భద్రతపై ప్లకార్డ్స్‌చేతబట్టి మిగతా 2లో

# రసవత్తరంగా బండలాగుడు పోటీలు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం వెంకటాయపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తిరుణాల మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి ధర్మపత్ని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు రసవత్తరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి చెమ్మర్తి జగన్మోహన్‌రాజు హాజరు కాగా జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి హరిప్రసాద్, హరిప్రసాద్, స్పెషల్‌క్లాస్ మిగతా 2లో





యువకుల మృతదేహాల వెలికితీస్తున్న పోలీసులు

# ఆపరేషన్ పెన్నా విజయవంతం

-పోలీస్, ఫైర్ సమన్వయంతో -యువకుల మృతదేహాల వెలికితీత

-కన్నీరు మిగిలింది అంటున్నా తల్లితద్రులు

-ఎస్సై శివ నాగిరెడ్డి నేతృత్వంలో శోధన

-జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో - సమన్వయ చర్యలు

**వల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పుష్పగిరి పెన్నానది వద్ద ఆదివారం చోటుచేసుకున్న విషాద ఘటనలో మునిగిపోయిన ఇద్దరు యువకుల మృతదేహాలను పోలీసులు అగ్నిమాపక సిబ్బంది స్థానిక జాలర్లుతో సాహసోపేతంగా సోమవారం సాయంత్రం వెలికితీశారు. మిగతా 2లో

# కన్నుల పండుగలా టిడిపి రాజంపేట పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

- హాజరైన మంత్రులు జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు కిశోర్ రెడ్డి, షాజహాన్ బాషా

- పెద్దఎత్తున హాజరైన పార్టీ నాయకులు,కార్యకర్తలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం న్యూ బైపాస్ రోడ్డు రామతులసి కళ్యాణ మండపం నందు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శిగా పఠాన్ ఖాదర్ ఖాన్ మరియు 41 మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి,పీలేరు శాసనసభ్యులు మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి,మాజీ జిల్లా మిగతా 2లో



సూర్య www.suryaa.com



## మహిళలు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**(మొదటి పేజీ తరువాయి)**అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు, బాలికల భద్రతపై గత కొన్ని నెలలుగా కాలేజీలు, పాఠశాలలు, పల్లె నిద్ర కార్యక్రమాల్లో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 112 నెంబర్ కు ఫోన్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. క్రిమినల్ (నేర పూరిత చర్య) కోణం ఉంటే చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి 8న జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలలో విజేతలకు బహుమతులను అందచేయనున్నట్లు ఎస్.పీ తెలిపారు. ర్యాలీకి విచ్చేసిన కళాశాల విద్యార్థినులందరూ మహిళా దినోత్సవ వేడుకలకు రావాలని జిల్లా ఎస్.పీ ఆహ్వానించారు. ర్యాలీలో అడిషనల్ ఎస్.పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అడిషనల్ ఎస్.పీ (ఏ.ఆర్) బి.రమణయ్య, కడప డి.ఎస్.పీ ఏ.వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్టేషన్ డీ.ఎస్.పీ ఈ.బాలస్వామి రెడ్డి, మహిళా పీ.ఎస్ సి.ఐ ఎల్లమరాజు, విద్యార్థినులు, నగరంలోని సి.ఐలు, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రసవత్తరంగా బండలాగుడు పోటీలు

**(మొదటి పేజీ తరువాయి)**ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ హాజరై ఎద్దుల బండ పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన ఐదు ఎద్దుల జతలకు వరుసగా 70 వేల రూపాయలు, 50వేల రూపాయలు, 30 వేల రూపాయలు, 20వేల రూపాయలు, పదివేల రూపాయలతో పాటు కన్సోలేషన్ బహుమతిగా 5000 రూపాయలు అందజేశారు. ఎద్దులబండ పోటీలను వీక్షించడానికి అధికసంఖ్యలో మండల వాసులు హాజరయ్యారు. గజ్జల శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని గీత ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాత్రి 8 గంటల నుంచి పాట కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తుమ్మలగుంట ఈశ్వరయ్య, రోశయ్య, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ పెన్నా విజయవంతం

**(మొదటి పేజీ తరువాయి)** ఈ రక్షణ చర్యలను ఆపరేషన్ పెన్నా అన్నట్టుగా నిర్వహించారు, ఆదివారం మధ్యాహ్నం కొండాపురం మండలం గండ్లూరు గ్రామానికి చెందిన పోలు శ్రీనాథ్, కడప అశోక్ నగర్ నివాసి పాలంపల్లి సాయి చైతన్య, కొర్రపాడు గ్రామానికి చెందిన సురేంద్ర లు ముగ్గురు స్నేహితులు సరదాగా నీటిలో దిగేందుకు వెళ్లారు ముందుగా ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద పోలీసులు నీటిలో దిగవద్దని హెచ్చరించడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు అనంతరం పుష్పగిరి పెన్నానది వద్ద ఎండ తీవ్రతలో నీటిలో దిగగా అక్కడ ఉన్న సుడిగుండాలకు ఇద్దరు యువకులు చిక్కుకుని మునిగిపోయారు, మరో యువకుడు అదృష్టవశాత్తూ బయటపడి స్థానికుల సహాయంతో సమాచారం అందించాడు, విషయం తెలిసిన వెంటనే వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి తన పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని శోధన చర్యలు ప్రారంభించారు, నీటి ప్రవాహం తక్కువగా ఉన్నప్పటికీ సుడిగుండాల మధ్య చిన్న బోటుతో సాహసోపేతంగా గాలింపు చేపట్టారు, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో డ్రోన్ సాయంతో గాలింపు చర్యలు మరింత వేగవంతమయ్యాయి, కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ సమన్వయం చేయగా కమలాపురం అగ్నిమాపక సిబ్బంది నిరంతరంగా సహకరించారు, ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రారంభమైన గాలింపు చర్యలు సోమవారం సాయంత్రం వరకు కొనసాగి చివరకు ఇద్దరు యువకుల మృతదేహాలను వెలికితీశారు, కన్నీరు మిగిలింది అంటూ తల్లితండ్రులు కుటుంబ సభ్యులు ఏడువగా, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై శివ నాగిరెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మా పోలీసు సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది డ్రోన్ ఆపరేటర్లు సమన్వయంతో శోధన చేపట్టామని తెలిపారు, జిల్లా ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం వల్లే ఆపరేషన్ పెన్నా విజయవంతమైందని అన్నారు, ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదకర ప్రాంతాల్లో నీటిలో దిగకూడదని సూచించారు..

## పెండింగ్ క్లయిమ్స్ చెల్లించాలి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డిమాండ్**

**వేంపల్లె మేజర్ న్యూస్:** తమ సంక్షేమ బోర్డుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లయిమ్స్ ని వెంటనే ప్రభుత్వం చెల్లించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ, సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూలన పడిన సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, కార్మిక గుర్తింపు కార్డు, పెళ్లి కానుక, ప్రసూతి సౌకర్యం, సహజ మరణం కింద ఆర్థికసాయం తదితర పథకాలను కొనసాగింపు



నిర్ణయంపై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్లుగా పెండింగ్ క్లయిమ్స్ ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లెపు బుజ్జిబాబు, దేరంగుల శ్రీను, కొమ్మెర గోపాల్, బాబాఫకృద్దీన్, కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.




## కన్నుల పండుగలా టిడిపి రాజంపేట పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)**అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,మదనపల్లె శాసనసభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ నూతన కార్యవర్గానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన కమిటీ పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లోను తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకొని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు,త్వరలో జరగబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తు ప్రజలతో మమేకం కావాలని వారు పిలుపునిచ్చారు.కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీ విజయానికి కార్యకర్తలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.అదే క్రమంలో 2029లో జరుగబోవు శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లోను ఇదే విధమైన ఫలితాలు పునరావృతమయ్యే విధంగా పార్టీని ప్రజలకు చేరువ చేయాలన్నారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తిన తెలుగుదేశం పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని వాటిపై ఏవిధంగా చేయాలో పరిశీలించడం జరుగుతుందన్నారు.నేడు రాష్ట్రంలో ప్రతిపక్ష వైకాపా కూటమి ప్రభుత్వంపై నిత్యం బురదజల్లే కార్యక్రమాలు చేయడం మినహా ప్రజలకు చేసింది ఏమీలేదని నిప్పులు చెరిగారు. వైఎస్ఆర్సీపీకి ధైర్యం ఉంటే శాసనసభ సమావేశాలకు హాజరై ప్రశ్నిస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. మరోవైపు శాసనమండలిలో ప్రతిపక్షం సమావేశాలు జరగకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు.రాయలసీమను సస్యశ్యామలం చేయడం కూటమి ప్రభుత్వం, చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలుచేస్తున్న ఘనత చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు.తెలుగుదేశం పార్టీ రథసారథి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువసారథి నారా లోకేష్,టిడిపికి అన్నివిధాలా అండగా నిలిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 20నెలలోనే సంక్షేమం అభివృద్ధికి అగ్ర తాంబూలం వేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారని పేర్కొన్నారు.పార్టీ మరియు ప్రభుత్వం జోడెద్దులుగా పరుగెడుతూ,కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలసి దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా ఏపీలో సంక్షేమ అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతుందని ఇదేస్ఫూర్తితో 2029 ఎన్నికల్లోను ఇవే ఫలితాలు పునరావృతం కావడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లాబాబు, కోడూరు ఇన్చార్జి రూపానంద రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంటు టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ మరియు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),దేవరింటి శ్రీనివాసులు,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,కౌన్సిలర్ పచ్చిపాల తులసి, మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు,డ్యాన్స్ రెడ్డి శేఖర్,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ కుటుంబసభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మన సొమ్ముకు బ్యాంకులో భద్రతేనా..!

**(మొదటి పేజీ తరువాయి)**అని ప్రశ్నించగా మీ బ్యాంకు ఖాతా అదేవిధంగా దానికి సంబంధించి న వివరాలతో ఫిర్యాదు ఇస్తే పరిశీలించి చెబుతామని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఎంతవరకు సబబు అని బ్యాంకు అధికారుల పనితీరు పట్ల ఆవేదన చెందాడు. తమ అనుమతి లేకుండానే నా బ్యాంకు ఖాతా నుండి ఎలా నగదు బదిలీ అయిందని ఇందులో బ్యాంకు వారి హస్తమ ఏమైనా ఉన్నద అని అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. మన ఖాతాలో నుంచి మన డబ్బులు అవసర నిమిత్తమై తీసుకొవాలిని బ్యాంకుకు వెళ్ళగా అక్కడ అధికారులు పలు అప్లికేషన్ల మీద సంతకాలు చేయించుకొని గంటల తరబడి పరిశీలించిగాని డబ్బులు ఇవ్వని అధికారులు నా సంతకం లేకుండా నా ప్రేమయం లేకుండానే నా అకౌంట్‌లో నుంచి వేలాది రూపాయలు వేరే వారి ఖాతాలకు యదేచ్ఛగా బదిలీ చేసుకొని దొంగలించడంపట్ల సైబర్ నేరగాళ్లకు బ్యాంకు సిబ్బందికి ఏవైనా సత్సంబంధాలు ఉన్నాయ అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకులో ఖాతాదారులు ఎన్నో నిలువ చేస్తున్న విషయము వారి ఖాతాలకు సంబంధించిన వివరాలు బయట వ్యక్తులకు తెలియడంపట్ల బ్యాంకు సిబ్బంది పనితీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకుకి సంబంధించిన కోట్లాది రూపాయలు ఉన్నా సైబర్ నేరగాళ్లుబ్యాంకుకి సంబంధించిన డబ్బులు దొంగలించకుండా ఆరుగాలం కష్టపడి నిరుపేదలు సంపాదించుకున్న జమ చేసిన ఖాతాదారుల సొమ్మునే దొంగలించడం సైబర్ నేరగాళ్లుకు మా ఖాతాలకు సంబంధించిన సమాచారం పూర్తి వివరాలతో వారివద్ద ఉండడంతో సునాయాస నంగా ఇష్టానుసారంగా బ్యాంకులో నగదుదాచుకున్న వారి ఖాతాలో నుంచి దర్జాగా సైబర్ నేలగాలు ఖాతాలలో నుంచి డబ్బులను దొంగలించి జలసాలు వినోదాలకు,జలసాలు విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ న్నారని అర్థమవుతుందన్నారు. తక్షణమే ఈ విషయంపై బ్యాంకు అధికారులు స్పందించి తగు న్యా తమ ఖాత నుంచి దొంగలించను నగదును రికవరీ చేస్తారని బాధితుడు కోరుకుంటున్నాడు.

## ట్రాఫిక్ కు అంతరాయం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో దాదాపు గంటసేపు బైఠాయించారు దాదాపు పదుల సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా కాశీనాయన మండలం గంగనపల్లి కు చెందిన కందుల దిలీప్ అమెజాన్ ఫ్లిప్‌కార్డ్. డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. దిలీప్ పై దాదాపు పది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి అంటించారు మొదట పోరుమామిళ్లలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుండి కడప రిమ్స్ కు తరలించడం జరిగింది. అనంతరం మెరుగైన చికిత్స కొరకు దిలీప్ ను తిరుపతికి తరలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతూ సోమవారం చనిపోవడం జరిగింది. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించలేదని దళిత సంఘ నాయకులు మృతుని బంధువులు మృతదేహాన్ని పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డుపై ఉంచి బైఠాయించి నిరసన తెలిపారు.



## పార్లమెంట్‌లో ప్రసంగించే అవకాశం కోసం "ఉపన్యాస పోటీలు"

**కడప టౌన్, మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ -2026 అనే కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్‌లో ప్రసంగించే అవకాశం కోసం ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి బి. ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కడప జిల్లాలలోని 18-25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఈ పోటీలలో పాల్గొనవచును ఈ పోటీలు" 50 ఇయర్స్ అఫ్ ఎమర్జెన్సీ లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ " అనే అంశం పై ఈ ఉపన్యాస పోటీలు ఉంటాయని జిల్లాలో గెలుపొందిన విజేత రాష్ట్ర స్థాయి, దేశ స్థాయి లలో పోటీలు ఉంటాయని రాష్ట్ర స్థాయి దేశ స్థాయిలో గెలిచినా విజేతలకు నగదు బహుమతులు ఉంటాయి . జిల్లా స్థాయి పోటీలు మార్చి నెల 6న శుక్రవారం కడప లోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల లో ఫిసికల్ మోడ్ లో జరుగుతుందని కావున జిల్లా లోని యువత దీని సద్వినియోగించు కోవాలని అలాగే ఈ ఉపన్యాస పోటీలలో పాల్గొన దళచిన వారు ముందుగా మై భారత్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకొని పేర్ల నమోదు కోసం ఈ క్రింది లింక్ ఉపయోగించు కోవాలని https://forms.Gle/ZfhLYBeiTRSWPPUU8 ఇతర వివరములు 8008819556 అనే నెంబర్ అలాగే కెఎస్ఆర్ఎం కళాశాల యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్షుమయ్య సంప్రదించవచ్చునని అయన తెలిపారు.

## మరణించిన హోంగార్డు కుటుంబానికి అండగా పోలీస్ శాఖ




**కేవి పల్లి, మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో అకాల మరణం చెందిన కేవీ.పల్లె, పోలీస్ స్టేషన్ హోంగార్డు యం. వేణుగోపాల్ (HG-303) సతీమణి కె. చంద్రకళకు కారుణ్య నియామక పత్రాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, సోమవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో అందజేశారు. బాధిత కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి ఆర్.ఐ యం. పెద్దయ్య, హెడ్ కానిస్టేబుల్ రమేష్ , హోంగార్డులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్సార్ కాలనీకి గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేయలేదు. దీంతో కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ నేపథ్యంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిధులతో సిసి రోడ్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సోమవారం వైఎస్ఆర్ కాలనీకి సిసి రోడ్లు వేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు సుమారు 600 మీటర్ల వరకు 35 లక్షలతో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు.. వైఎస్ఆర్ కాలనీలో సిసి రోడ్లు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు ఎంపీ నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తూ ఉండడంతో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని మాధవరం పోడు గ్రామ ప్రధాన జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దక్షిరాజు రంగరాజు (46) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తిరుపతి వైపు నుంచి వస్తున్న కారు, రోడ్డు దాటుతున్న సమయంలో కారు రంగరాజును వేగంగా ఢీకొట్టింది. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం

**- తహసీల్దార్ వై. సంజీవరెడ్డి - ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి**



**దువ్వూరు,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంనందు ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి, సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు మండల అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. మండల అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులకు తెలిపారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, మండల విద్యాశాఖ అధికారి రమణయ్య,ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 1700 మందికి అన్నప్రసాద వితరణ

**-అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి**




**పుల్లంపేట, మేజర్ న్యూస్:** కనక రుద్రమ్మ తిరుణాల సందర్భంగా ఈరోజు ఏడవసారి పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో దాతలు సహకారంతో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది ఇందులో దాదాపుగా 1700 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమమును పుల్లంపేట మండల ఎస్సై చిన్నరెడ్డప్ప చేతులమీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఎస్ఐ చిన్న రెడ్డప్ప మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమైక్యం సేవా సంఘము వారి సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయమని నీయమని గతంలో చేసినటువంటి కార్యక్రమాలు కూడా చాలా అద్భుతంగా జరిగాయని భవిష్యత్తులో కూడా వీరి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి మా వంతు తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేయడం జరిగింది. అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ దాతలు విరివిగా విరాళాలు అందించి ఏడవ సారి కూడా అన్న ప్రసాద కార్యక్రమ నిర్వహణకు దాతలు సహకరించిన తీరు అభినందనీయమని సహకరించిన దాతలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలియజేశారు. ఇలాగే భవిష్యత్తులో అమ్మవారి కృప దయవల్ల అలాగే దాతల సహకారంతో మరిన్నిసార్లు మేము అన్నప్రసాద కార్యక్రమం చేపట్టగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు వాహీద్,సంఘ కోశాధికారి నరసింహులు, సంఘం వాలంటీర్లు మురళి,నాగార్జున, భాస్కర్, చంద్రశేఖర్, సుధాకర్ ,మదన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారులు అన్ని రంగాల్లో రానించాలి

**- ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్**

**- జిల్లాస్థాయి వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు**

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక భవిత కేంద్రంలో చదువుతున్న చిన్నారులు అన్ని రంగాల్లో రానించాలని ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్ లు కోరారు. కడపలోని స్కౌట్ హాల్లో జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగ విద్యార్థులకు వివిధ ఆర్ట్, కల్చరల్ కాంపిటీషన్ పోటిలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక భవిత కేంద్రానికి చెందిన కావ్యశ్రీ, సిద్దిక్, అక్షయ్, వెంకటతేజ లు ప్రథమ బహుమతి, రవళి ద్వితీయ బహుమతిని సాధించారు. అలాగే ఫ్యాన్సీ డ్రెస్ పోటిల్లో అమ్మాజీ బహుమతి సాధించిందని భవిత కేంద్రం ఐఇఆర్పీ యశోద వెల్లడించారు. వీరి ప్రతిభను డిఇఒ షంషుద్దీన్, సమగ్రశిక్ష అధికారి ప్రేమంత్ కుమార్ అభినందించారు. దీంట్లో భాగంగా సోమవారం ఆ చిన్నారులను ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్‌లు ప్రశంసించారు.

ప్రతిభ కలిగిన చిన్నారులను మరింత ప్రేరణ సాధించే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సాకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పీ సుజాత, సిజీవి సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
3 మార్చి 2026

# ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి

### రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి పాలన సాగిస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని శివానంత పురం కాలనీ ఏర్పాటు అయ్యి దాదాపు 40 సంవత్సరాలు గడుస్తున్నా దీనావస్థలు చేరిన రోడ్లను పాలకులు పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. ప్రజలు ఎదుర్కొంటున్నఇబ్బందులనుగుర్తించిన శ్రీనివాసరెడ్డి డివిజన్ నాయకుల విజ్ఞప్తి మేరకు, సుమారు రూ, 30 లక్షల నిధులతో ప్రధాన రోడ్డును సౌకర్యంగా పూర్తిచేసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ 40 ఏళ్లుగాఅభివృద్ధికినోచుకోకపోవడం విచారకర మన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధానిత క్రమంలో ఈ రోడ్డు పనులు పూర్తి చేశామని చెప్పారు. నగరాన్ని అనే విధాల అభివృద్ధి చేయడమేతమలక్ష్యంఅన్నారు. రోడ్డు ఏర్పాటుఅయినందుకుస్థానికప్రజలు శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించి,కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలోడివిజన్ ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలి ప్రయత్నంలోనే అద్భుతమైన విజయం

### సైనిక స్కూల్‌కు ఎంపికైన రాజు హై స్కూల్ విద్యార్థులు



**రాజంపేట, మేజర్ న్యూస్**; రాజు హై స్కూల్ లో సెల్ఫ్ రీడింగ్ గ్రూపు ప్రారంభించిన తొలి ఏడాదిలోనే ఒలంపియాడ్ బ్యాచ్ కు చెందిన జె.మౌనిష్, సి. సాహిత్ అనే విద్యార్థులు సైనిక్ స్కూల్ కు ఎంపిక అయ్యారు. సైనిక్ స్కూల్‌కు ఎంపిక అయిన విద్యార్థులను సోమవారం రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగురఘురామరాజు,హెచ్ఎం వి.మోహన్ రెడ్డి, అకడమిక్ ఇంచార్జ్ హబీబ్ మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో సెల్ఫ్ రీడింగ్ గ్రూపు ప్రారభించిన తొలి ఏడాదిలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకమైన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ మార్కులతో, ర్యాంక్‌లు సాధించి సైనిక స్కూల్‌కు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఫలితాల సాధనలో తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు జి.సుప్రియ, గాయత్రి, ఫర్హానల కృషి ఎంతో ఉందన్నారు. ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులు సైనిక్ స్కూల్‌లో సీట్లు సాధించాలి అన్న పట్టుదలతో శ్రమించడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. రానున్న నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూడా తమ పాఠశాల విద్యార్థులు ర్యాంకులు సాధించి నవోదయ స్కూల్ లో కూడా సీట్లు సాధిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి



**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైనపరిమితులలోనిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూస్పష్టమైనఆదేశాలు జారీచేశారు.బాధితులకున్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు , మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి , పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ అవార్డుతో జాతీయ స్థాయిలో మెరిసిన పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థిని



**పీలేరు మేజర్‌న్యూస్** : భారత ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ అఫ్ సైన్స్ & టెక్నాలజీ ఆధ్వర్యంలో, డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ టెక్నాలజీ నిర్వహి స్తున్న ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ అవార్డు మనక్ 202526 కార్యక్రమంలో పీలేరు పట్టణానికి చెందిన శ్రీ భువన విద్యాలయం విద్యార్థిని జ్ఞాన దీప్తి ఎంపికైనట్లు ఆ విద్యాసంస్థ కరస్పాండెంట్ గోరంట్ల ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గుణ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి గాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 3,424 మంది విద్యార్థులు ఈ అవార్డు కోసం ఎంపిక కాగా, అందులో శ్రీ భువన విద్యాలయం విద్యార్థిని చోటు దక్కించుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎంపిక కావడం గొప్ప విషయమని తెలిపారు. జ్ఞాన దీప్తి కృషి, ప్రతిభ, సైన్స్ ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి కారణమని చెప్పారు. శ్రీ భువన విద్యాలయం ఎల్లప్పుడూ విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తామని గోరంట్ల ఉమా రమాదేవి తెలిపారు. ఈసందర్భంగాజ్ఞానదీప్తికి హృదయ పూర్వకఅభినందనలుతెలియజేస్తూ,ఆమె భవిష్యత్తులోమరిన్నివిజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### డాక్టర్. ఎస్‌బివిఆర్ డిగ్రీ ప్రిన్సిపల్ వెంకట సుబ్బారెడ్డి



**బద్వేల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి అనిడాక్టర్. శ్రీ విజయ వేముల వీరా రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి చైతన్య హై స్కూల్ పాఠశాలఆవరణలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ సిబ్బంది అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల జ్ఞాపకాలతో వారి స్నేహితులతో, ఉపాధ్యాయుల తో ఆటపాటలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా!!వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విద్యార్థులు క్రమశిక్షణతో, ఆత్మ విశ్వాసంతో చదివి న్నప్పుడే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోని తమ తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులకు గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి అని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల ఎలా వ్రాయాలో మెళకువలు వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థుల భవితకు ఎల్లవేళలా అండగా ఉంటామని, పది పరీక్షలలో పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తెచ్చి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తేవాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన గౌతం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాయుతంగాచదివి, పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సందేశం ఇచ్చారు. పాఠశాల ఇంచార్జి శివరామిరెడ్డి మాట్లాడుతూకష్టపడి ఇష్టపడి చదవడమే ఏకైక విజయ మార్గమని పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రీ ఫైనల్ పరీక్షలలో ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేసి వారిని అభినందించారు. అనంతరంవిద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతికకార్యక్రమాలుఅందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆకాశమే హద్దుగా అవకాశాలు అందిపుచ్చుకోవాలి

### ఎంఇఓ వెంకట్రామిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రాథమిక దశనుండే ఆకాశమే హద్దుగా అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఇఓ వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థులకు కాంపిటీషన్ పోటిలు నిర్వహించారు. అలాగే మొదటి మూడు స్థానాల్లో బహుమతులు అందజేశారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలను సమన్వయ పరుచుకుని పోటి పరిక్షలను భవిష్యత్‌లో కుడా కొనసాగిస్తామని ఎంఇఓ వెల్లడించారు. ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు సంగమేశ్వర రెడ్డి, ఆంజనేయులు, రమేష్, చెరుకూరు శ్రీనివాస్, కామేశ్వరరావు, హెచ్ఎంలు నాగాంజనేయులు, రవికుమార్, శ్రీనివాస రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిఆర్పిలు కళ్యాణి, రాధ, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన శ్రీ దిన్నె పాటి బసిరెడ్డి వికాస్ సూల్ విద్యార్థులు..



**కడప మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో శ్రీ దిన్నపాటి బసిరెడ్డి వికాస్ విద్యార్థులు 18 మంది రాత పరీక్షలో అర్హత సాదించినట్లు ఆ సంస్థ డైరెక్టర్ శ్రీదీన్నెపాటి బసిరెడ్డి తెలిపారు, సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వికాస్ కోచింగ్ సెంటర్ నుంచి 18 మంది విద్యార్థిని విద్యార్థులు అర్హత సాదించారు, ఇందులో300మార్కులకు గాను259మార్కులు టి.రఘునందన్ డి.దక్షకన్య, డి.మోక్షిత్ రెడ్డి, కె.జాతిని రెడ్డి, పి.వినయ్, టి.వి.అష్మిత, అక్షయకుమార్, పి.బేకాశ్వర్, పైన మార్కులు సాదించి ప్రవేశ పరీక్ష అర్హత సాదించినట్లు ఆయన తెలిపారు. సైనిక్ స్కూల్ ప్రేవేశ పరీక్ష ప్రతిభ చాటిన విద్యార్థులను కరస్పాండెంట్ డి.శివకళ, ఉపాద్యాయులు అభినందించారు, ఈ ఫలితాలు సాదించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు..

# రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన పెనగలూరు మండల టిడిపి అధ్యక్షుడు నారాయణరెడ్డి

**పెనగలూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని రామ్ తులసీ పంక్షన్ హాల్ నందు రాజంపేట పార్లమెంటరీ కమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి పెనగలూరు మండల టిడిపి అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెనగలూరు మండల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని సుగవాసి ప్రసాద్ బాబుకి పెనగలూరు మండలం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షామీర్ భాష తాటిపైన ధన తుమ్మల రమణయ్య నాయుడు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



సూర్య www.suryaa.com
మంగళవారం 3 మార్చి 2026

## అంగన్వాడి పాఠశాలలు మూసివేత



**పులివెందుల మేజర్ న్యూస్** : అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లకు కనీస వేతనాలు పెంచాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం విజయవాడలో అంగన్వాడి టీచర్లు ధర్నా చేపట్టారు. వారు చేపట్టిన ధర్నాకు సంఘీభావం తెలుపుతూ పులివెందుల ప్రాంతంలోని అంగన్వాడీ టీచర్లుపాఠశాలలు మూసివేసి సంఘీభావం తెలిపారు. సందర్భంగావారుమాట్లాడుతూఅంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే చంద్రబాబు నాయుడు అమలు చేయాలన్నారు

## కంటైనర్ ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలంలోని కొత్త బోయినపల్లి ఇసుకపల్లి క్రాస్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ఘటన లో నడిచి వస్తున్న వ్యక్తిని బళ్లారి నుంచి చెన్నైకి వెళ్తున్న కంటైనర్ ఢీకొంది.గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం పాలయ్యారు.మృతుని వివరాలు తెలియ రావలసి ఉంది.రాజంపేట రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఇదే సంఘటన స్థలంలో గత నెల 27వ తేదీన లారీ ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతి చెందారు. కడప చెన్నై ప్రధాన రహదారిలో గల వి జంక్షన్ వద్ద నుండి ఆర్టీవో కార్యాలయం వరకు రోడ్డు మధ్యలో దివండర్ ఏర్పాటు చేస్తే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అరకట్టొచ్చని సంబంధిత అధికారులకు స్థానికులు కోరుతున్నారు.

## సిపిఐ నాయకులు అబ్దుల్ ఖాదర్ చనిపోవడం బాధాకరం

### – సిపిఐ పార్టీకి తీరని లోటు – ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** : సిపిఐ సీనియర్ నాయకులు గుండ్లూరు అబ్దుల్‌ఖాదర్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రొద్దుటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం చనిపోవడం జరిగింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పోరుమామిళ్ల పట్టణంలోని బెస్తవీధిలో ఉన్న వారి స్వగృహానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.అనంతరంవారికుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అబ్దుల్ ఖాదర్ జీవితాంతం ప్రజాసేవకు అంకితమై పనిచేసిన ఆదర్శ నాయకుడని, ఆయన మరణం పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యంవారికుటుంబసభ్యులకుప్రసాదించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సీఎం భాష, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ ఇషాక్, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, చాపాటి నారాయణరెడ్డి,1 వ సచివాలయం కన్వీనర్ హుస్సేన్ పీరా, పార్టీ నాయకులు షేక్ మస్తాన్, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల పరిధిలో రేణిగుంట కడప జాతీయ పై నీలి పల్లికి చెందిన సిరివరం పెంచలయ్య(50) తండ్రి పేరు సిరివరం నరసింహులు రోడ్డు ప్రక్కన సాయంకాలం 6.00 గంటల సమయంలో నడచుకుంటూ వెళ్తున్నపపుడు రాజంపేట నుండి వస్తున్న గుర్తు తెలియని కారు అతనిని గుద్ది వెళ్లిపోవడం జరిగిందని, సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకొని గాయపడిన వ్యక్తి నీ రాజంపేట ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పంపడం జరిగిందని తెలిపారు. దారి మధ్య లోనే వ్యక్తి మృతి చెందారని అన్నారు. కారు వివరాలు తెలియాల్సి ఉంది అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు.

## క్రాకర్స్ దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి



**గాలివీడు,మేజర్‌న్యూస్;** మండలంలోని క్రాకర్స్ అమ్మి దుకాణదారులు ప్రభుత్వం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ కృష్ణంరాజు నాయక్ తాసిల్దార్ భాగ్యలత లు యజమానులకు తెలియజేశారు. సోమవారం మండలంలోని క్రాకర్స్ బాణాసంచా దుకాణాలను పోలీసులు రెవెన్యూ అధికారులు కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ట్రాకర్స్ దుకాణం దగ్గర నీళ్లతోపాటు, ఫైర్ సేఫ్టీ కచ్చితంగా కలిగి ఉండాలని తెలియజేశారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే తమ దృష్టికి తీసుకురావడంతో పాటు, ఫైర్ సేఫ్టీని ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి ఆర్ఐ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.


## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవు



### సిద్ధవటం ఎస్సై హారిక

**సిద్ధవటం మేజర్‌న్యూస్** : సిద్ధవటం మండలంలోని గ్రామాలలో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని సిద్ధవటం మండల ఎస్సై హారిక హెచ్చరించారు ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో సోమవారం మాట్లాడుతూ మండలంలో కోడి పందేళ్లు, జూదం, పేకాట నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని, పల్లెల్లో ప్రశాంతత వాతావరణం ఉండేటట్లు ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని అనుమానిత పల్లె ప్రాంతాలపై కొంతమందిపై నిఘా వేసి ఉంచామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## రైతు పొలంలో భారీ రంధ్రం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సి.కొత్తపేట వద్ద జయరామిరెడ్డి అనే రైతు పొలంలో భారీ రంధ్రం పడింది. దాదాపు 2 అడుగుల వృత్తాకారంలోగుంతపడగా 20 అడుగుల లోతుతో భారీ రంధ్రం ఏర్పడింది. బావి తవ్వినట్లుగా గుంతపడటం స్థానికులను ఆశ్చర్యపరిచింది.రంధ్రం గుర్తించిన రైతులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎవరైనా రంధ్రం వద్దకు చేరి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉండటంతో గ్రామ రెవెన్యూ సహాయకుడిని కాపలాగా ఉంచారు. గతంలో బావి తవ్విన ప్రాంతంలో రంధ్రం పడిందా? భూమి కుంగిపోయిందా అనే విషయం అధికారులు తేల్చాల్సి ఉంది. అసలు ఇలా భూమి ఎందుకు కుంగిపోతుంతో అధికారులు పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. భూమిలో పంటసాగు చేయకపోవడం, పొలంలో ఎవరూ లేని సమయంలో భూమి కుంగడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

## ఆహార నియమాలను పాటించడం వల్ల ఆరోగ్యవంతులు జీవిస్తాం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఆహార నియమాలను పాటించడం వల్ల, సంపూర్ణ ఆరోగ్యవంతులు జీవించాలని సురేంద్రనగర్ వైద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. బద్వేల్ పట్టణంలో ఎన్జీవో హోంలో ఫిజియోథెరపీ ఏఎన్ఎం, ఆశాలకు సోమవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, దేవుడు ఇచ్చిన ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలన్నారు. వీలైనంతవరకు బయట ఆహార పదార్థాలను మాని, ఇంట్లో తినాలన్నారు. ఆకు కూరలు, కాయగూరలను సమృద్ధిగా తినాలన్నారు. నొప్పులకు తరచూ మందులను వాడకూడదన్నారు. ఫిజియోథెరపీ ద్వారా నడుము, మెడ నొప్పులు, కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చని, ఫిజియోథెరపిస్టులు సంతోష్‌కుమార్ ,రమేష్ లు అన్నారు. ఏ నొప్పులు ఎలాఉపశమనంపొందాలో,వారుచేసి చూపించారు. నీరు కాచి, చల్లార్చి త్రాగడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఅధికారులు సౌమ్య, శరత్ చంద్ర ,మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, సూపర్వైజర్ శివరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య, యూ పి హెచ్ సి ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



## పండుగ వాతావరణంలో డ్యాన్స్ రెడ్డిశేఖర్ జన్మదిన వేడుకలు

■ హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెదేపా నేతలు ■ శుభాకాంక్షలు తెలిపిన గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,ఒకటో వార్డ్ టిడిపి ఇంచార్జి ఇడగొట్టి రెడ్డి శేఖర్ (డ్యాన్స్ రెడ్డెప్ప) పుట్టినరోజు వేడుకలు ఆదివారం రాత్రి అమ్మచెరువు మిట్ట నందు గల అరివేణి ఫంక్షన్ హాల్ నందు పండుగ వాతావరణంలో జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాతోపాటు తెలుగుదేశం పార్టీ,కూటమి నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి,శాలువా,పూలమాలతో సత్కరించి డ్యాన్స్ రెడ్డెప్పకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ డ్యాన్స్ రెడ్డెప్ప తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. టిడిపి నాయకులకు,కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటూ ప్రజా శ్రేయస్సుకై నిరంతరం పనిచేస్తూ అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్నారని కొనియాడారు.పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి అధిష్టానం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి అప్పగించిందని గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డ్యాన్స్ రెడ్డి శేఖర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నతపదవులుఅలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం డ్యాన్స్ రెడ్డెప్ప మాట్లాడుతూ తనపై అభిమానంతో నా పుట్టిన రోజు వేడుకలకు విచ్చేసి నన్ను ఆశీర్వదించిన ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా,కూటమినేతలు,గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.భవిష్యత్తులోనూ అందరి ఆదరాభిమానాలు తనపై ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం అందరూ కలిసి విందు భోజనం ఆరగించారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు కోన భాస్కర్,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం,బెల్లె రెడ్డి ప్రసాద్,కంచర్ల మల్లికార్జున నాయుడు, నక్కింటి మోహన్,గుత్తికొండ త్యాగరాజు,తమ్మిశెట్టి రామకృష్ణ,రెడ్డి శేఖర్ నాయుడు, వేమయ్య,ఆదెప్ప, రాజ్ కుమార్,గుత్తా సుధాకర్ నాయుడు,విక్రమ్ మరియు డ్యాన్స్ రెడ్డెప్ప కుటుంబ సభ్యులు, ,పెద్ద ఎత్తున కూటమి నేతలు పాల్గొన్నారు.



## ఘనంగా ఇంటర్ స్కూల్ కరాటే ఛాంపియన్‌షిప్




**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్ :** శరీర శుద్ధి ద్వారా మనస్సును పవిత్రం చేయడమే మార్షల్ ఆర్ట్స్ యొక్క అంతిమ లక్ష్యమని వాయల్పాడులోని గ్రేస్ గార్డెన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బాబు జాన్ అన్నారు.మదనపల్లెలోని కె.ఎమ్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో మదనపల్లె యూత్ కరాటే మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 1వ ఇంటర్ స్కూల్ కరాటే ఛాంపియన్‌షిప్2026 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాబు జాన్,విజయభారతి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,అభ్యుదయ పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ బాబులు హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే అభ్యాసం విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడుతుందని,ఇది పిల్లల్లో ఆత్మవిశ్వాసం, ఓర్పు,కృషి,క్రమశిక్షణ వంటి జీవిత నైపుణ్యాలను పెంపొందిస్తుందన్నారు.పోటీల్లో మదనపల్లెలోని విజయభారతి స్కూల్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుంది.గ్రేస్ గార్డెన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన మాస్టర్ ఎం.బెన్నిక్,మాస్టర్ ఎం.జైనుల్లా ఖాన్,కుమారి ఎం.బెన్నిక,కుమారి పి.రెడ్డి వివిధ విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించారు.ఈ పోటీలలో మొత్తం ఆరు పాఠశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు.

## తొండూరు హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**తొండూరు మేజర్‌న్యూస్ :** చపాటి గంగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పులివెందులలో బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన టాలెంట్ టెస్ట్‌లో తొండూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే వి సుబ్బారెడ్డి తెలిపారు ఈ పరీక్షల్లో తొమ్మిదో తరగతి విభాగంలో షర్మిల మొదటి స్థానంతో 4000రూపాయలు రూపాయలుబహుమతి ,మెమెంటోను, అరవింద్ మూడో స్థానంతో2000బహుమతి,మెమెంటోనుఎనిమిదోతరగతిలోశివసాయి తమన్ మొదటి స్థానం పొంది 4000 రూపాయల బహుమతి మెమెంటోను నిర్వాహకులనుండిఅందుకున్నారు.విద్యార్థులుఇంతమంచిప్రతిభను కనపరచ దానికి ప్రోత్సహించిన గణితఉపాధ్యాయులు రమణనువిద్యార్థులను అభినందించారు



# గోపవరం హత్య కేసులో 5 మంది అరెస్ట్ : 14 రోజుల రిమాండ్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గోపవరం గ్రామంలో లారీ డ్రైవర్ షేక్ మహమ్మద్ హత్య కేసులో 5 మందిని సోమవారం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులుగా గుర్తించిన నేరబోయిన చిన్న కంబయ్య, ఆర్కట వేముల షాకీర్, తిప్పగాళ్ళ వెంకటేష్, షేక్ మహమ్మద్ మరియు ఒక బాల నేరస్తున్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 27 గా తేదీన రూ.6,000/- బాకీ డబ్బుల విషయంలో వాగ్వాదం ఘర్షణకు దారితీసి, మృతుడిపై పైన తెలిపిన పైన తెలిపిన నిందితులు కాళ్ళ, చేతులతో మరియు ఇనుప రాడ్ తోను,మోటార్ సైకిల్ తాళం తో పొడిచి గాయ పరచగా, గాయ పడిన మృతుడిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుండి కడప రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేయగా, చికిత్స పొందుతూ మృతుడు మరణించినట్లు పోలీసులు వివరించారు. కేసు దర్యాప్తు చేసి ఏ దినం పైన తెలిపిన నిందితులను చిన్న శెట్టిపల్లి సమీపంలో ప్రొద్దుటూర్ రూరల్ సిఐ యం.నాగ భూషణ్, ఎస్సై శ్రీకాంత్ లు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి వారిని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కోర్టు వారిని 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపిందని పోలీసులు తెలియజేశారు.

## ఎలాంటి రుసుములు లేకుండా ప్రజలకు ఆన్లైన్ సేవలు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట మండల కేంద్రంలోని ప్రజలు ఆన్లైన్ సేవలకోసం ఎవరికి ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని రాజంపేట మండల తహసీల్దార్ పీర్ మున్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకి ఆన్లైన్‌లో ఎలాంటి అవసరాలు ఉన్నా, ఎలాంటి మ్యుటేషన్ లు గానీ, ఆన్లైన్ లో చేర్పుట, మరియు తొలగించుట లాంటి ఎలాంటి ఆన్లైన్ సేవలకు ప్రజల వద్ద ఎవ్వరు ఎలాంటి రుసుములు తీసుకోకూడదని, అలాగే ప్రజలు కూడా చెల్లించాల్సిన పనిలేదని ఆమె తెలిపారు. నిబంధనలుఉల్లంఘించిఎవరు రుసుములు తీసుకున్నా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ప్రజలు ఎలాంటి సర్టిఫికెట్ ల కోసం కానీ, లేదా ఆన్లైన్ సేవల మ్యుటేషన్ సేవల కొరకు, పట్టా పసుపుక్కల సేవల కొరకు తనని నేరుగా సంప్రదించవచ్చునని, ఎవరైనా సంబంధిత అధికారులు ప్రజలనులంచంచాలుకోరితే వెనువెంటనే 9959667588 నెంబర్ కు సమాచారం ఇవ్వవలసిందిగా ఆమె కోరారు. ఇది ఇలా ఉండగా నారపరాజు సుబ్బనరసమ్మ కు చెందిన తాళ్లపాక గ్రామ పొలం సర్వే నెంబర్ 687-1లో 0.68 సెంట్లు, 687-2 లో 0.49 సెంట్లు, 688-1బి లో 0.07 సెంట్లు భూమిని మరియు ముమ్మడి జయమ్మకు చెందిన సర్వేనంబర్960-4లో 0.91 సెంట్లు భూములను ఆన్లైన్‌డెత్‌మ్యుటేషన్‌కొరకు అధికారులను సంప్రదించగా వారిని ఏ అధికారి కూడా రుసుము చెల్లించమని అడగలేదని, మండల అధికారులు వారికి అతితక్కువవ్యవధిలోనేఆన్లైన్‌మ్యుటేషన్ పూర్తి చేశారని వారే స్వయంగా తహసీల్దార్ ఎదుట తెలిపారు.

## మూడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని చిన్న కుడాల సబ్ స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ వర్క్ జరుగుతున్నదంవల్ల మూడు సబ్‌స్టేషన్ పరిధిలో అనగా చిన్న కుడాల, తేర్నాంపల్లి, దొండ్ల వాగు, సబ్ స్టేషన్లలో మెయిన్టెన్ వర్క్ జరుగుతుండడం వల్ల మంగళవారం మరియు బుధవారం రెండు రోజులు ఇలానే ఉంటుంది.త్రీఫేస్ సప్లై తెల్లవారుజామున 4:00 గంటల నుండి ఉదయం 9:00 గంటల వరకు త్రీఫేస్ సప్లై ఉంటుంది. అలాగే ఉదయం 9 :00 గంటల నుండి సాయంత్రం5:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం. అలాగే బ్యాలెన్స్ ఉన్న కరెంటు రాత్రి 9 గంటల నుండి త్రీఫేస్ సప్లై ఉంటుందని లింగాల విద్యుత్ ఏఈ రమేష్ బాబు తెలిపారు. వీటికి రైతులందరూ సహకరించాలని ఆయన తెలిపారు.

# బ్రతికే ఉన్న వ్యక్తికి డెత్ సర్టిఫికేట్ మంజూరు

▪ పిజిఆర్ఎస్‌లోబాధితుడు పి.సయ్యద్ ఖాన్ పిర్యాదు ▪ ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం సిటిఎంకు చెందిన పి.సయ్యద్ ఖాన్ బ్రతికే ఉన్నప్పటికీ,డెత్ సర్టిఫికేట్ జారీ చేసిన అధికార యంత్రాంగం తీరు విస్మయానికి గురిచేసింది. సోమవారంమదనపల్లెజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోజరిగినపిజిఆర్ఎస్‌లోబాధితుడు పి.సయ్యద్ ఖాన్ డెత్ సర్టిఫికేట్ జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సయ్యద్ ఖాన్ పాత్రికేయులతో మాట్లాడుతూ కోర్టు కేసుకు సంబంధించి తన తమ్ముడు పి.దావూద్ ఖాన్ తాను చనిపోయినట్లు డెత్ సర్టిఫికేట్ తీసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తన స్వగ్రామం మదనపల్లె మండలం సిటిఎం అని,తండ్రి పి.మున్సేఖాన్‌కు ముగ్గురు భార్యలు,ఐదుగురు కుమారులని తెలిపారు.అయితే పంచాయతీ




సెక్రటరీ,విఆర్ఓలు తాను బ్రతికే ఉన్నానని తెలిసినా డెత్ సర్టిఫికేట్ 2005 నవంబర్ 10న చనిపోయినట్లుజారీచేయడంజరిగింద న్నారు. ఇటీవల డెత్ సర్టిఫికేట్ ను కోరుతూ దరఖాస్తు 2024 డిసెంబర్ 28న నమోదు చేయడం జరిగిందని తెలిపారు.తనకు కోర్టు కేసులో కౌంటర్ దాఖలు సమయంలో డెత్ సర్టిఫికేట్ జారీ చేసినట్లు తెలిసిందని తెలిపారు.సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా తాను చనిపోయినట్లు ప్రొసిడింగ్ తెచ్చుకుని,తహశీల్దారు కార్యాలయం నుంచి డెత్ సర్టిఫికేట్ ను 2026 ఫిబ్రవరి 9 వ తేదిన పొందినట్లు తెలిపారు.తన తండ్రికి ఐదుగురు సంతానం అయితే ఆరు మందిగా చూపించి డెత్ సర్టిఫికేట్ ఎలా పొందారు.నేను బ్రతికే వున్న చనిపోయిన వ్యక్తి ఎవరూ,తన తండ్రి ఆస్తి పంపకాలు చేసిన సమయంలో తన వయస్సు 9 సంవత్సరాలని తెలియజేశారు.కోర్టులో కేసుల కోసం తను చనిపోయినట్లు పి.దావూద్ ఖాన్ డెత్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేస్తే అధికారులు విచారణ చేయకుండా ఎలాంటి ఆధారాలు జత చేయకుండా ఎలా డెత్ సర్టిఫికేట్ ఇస్తారని ప్రశ్నించారు. దీనిపై అధికారులు సమగ్రంగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తాను మృతి చెందినట్లు సర్టిఫికేట్ ఇచ్చిన వారిపై పోలీసులకు పిర్యాదు చేస్తామని ప్రకటించారు.

## చంద్రగ్రహణ ప్రభావం...పొలతల శివాలయం మూసివేత

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పొలతల శివాలయాన్ని మంగళవారం ఉదయం 10 గంటల నుండి చంద్రగ్రహణ ప్రభావం కారణం గా మూసి వేస్తున్నట్లు దేవాలయ చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణ నాయక్ భక్తులకు మరియు ప్రజలకు విజ్ఞప్తి చేశారు... తిరిగి నాలుగవ తేదీ తెల్లవారు ఝామున ఐదు గంటలకు ఆలయ అర్చకుల తో దేవాలయాన్ని సంప్రోక్షణ చేసి అనంతరం శివపార్వతులకు పూజలు చేసి తదనంతరం స్వామివారి దర్శనమునకు అనుమతించ గలమని విజ్ఞప్తి చేశారు..

## జేఏసీ నూతన కార్యవర్గం ఏర్పాటు




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తాలూకా నూతన జేఏసీ కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక విశ్రాంత ఉద్యోగుల సంయుక్త కార్యచరణ సమితి జేఏసీఅధ్యక్షుడిగా గజ్జల జగన్నాథ్ రెడ్డి కన్వీనర్ గా అమర్నాథ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. కో చైర్మన్ లనుడివి కొండారెడ్డి, జి మల్లేష్ శ్రీనివాసులు రాజేంద్రులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆర్గనైజేషన్ సెక్రటరీగా శివ శంకర్రావు కన్వీనర్ గా ఎం శ్రీకాంత్ రెడ్డి రామాంజనేయులు పి గంగయ్య సుగుణాకర్ లను ఎన్నుకున్నారు ట్రెజరర్ గా రామగంగాధర్ రెడ్డి యాదవ్ కార్యవర్గ సభ్యులుగా నాగ సుబ్బరాయుడు సుదీర్ కుమార్ రెడ్డి సురేంద్రనాథ్ సోమశేఖర్‌శరణాతులనుఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి కన్వీనర్ అమర్నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ. మాపై నమ్మకంతో మాకు ఈ పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు విద్యాసాగర్‌రావుతోపాటురాష్ట్రనాయకులకుప్రత్యేకకృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు జేఏసీబలోపేతంచేసే విధంగా తమ వంతు కష్టపడి పని చేస్తామన్నారు.

## ప్రొద్దుటూరులో 10వ తరగతి విద్యార్థి మృతి

తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న టూ టౌన్ పోలీసులు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో 10 వ తరగతి విద్యార్థి సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనకు సంబంధించిన టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కల్లుట్ల గ్రామానికి చెందిన ఓబులేసు, గంగాదేవిల కుమారుడు నరసింహులు(15) అనే విద్యార్థి గత ఐదు సంవత్సరాల నుంచి ప్రొద్దుటూరులోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉంటూ అక్కడే చదువుకుంటున్నాడని, కాగా సోమవారం ఉదయం 6 గంటలకు చూసేసరికి నరసింహులు హాస్టల్ ప్రాంగణంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని వివరించారు. హాస్టల్ వార్డెన్ హుటాహుటిన వచ్చి చూడగా విద్యార్థి అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థి తల్లిదండ్రులకు సర్ది చెప్పి మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, విద్యార్థి మృతికి గల కారణాలపై విచారణ చేపట్టామని తెలిపారు.

# భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలి

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల పరిధిలో గ్రామీణ వలసలు నివారణకు భూమిలేని పేదలందరికీ రెండు ఎకరాలు చొప్పున భూ పంపిణీ అమలు చేయాలని అదేవిధంగా జెడ్ హెచ్ డి సి భూములకు పట్టాలు ఆన్లైన్లో అమలు చేసి రైతు భరోసా కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,కార్యదర్శి వీరబ్రహ్మం,వీర ప్రతాప్ మహేంద్ర యాదవ్ కోరారు. సోమవారం ఉదయం స్థానిక తహసిల్దార్ వెంకటరమణమ్మ కు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ అమలు చేయాలని ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలోనే అమలు చేయాలని గ్రామాలలో కూలీలకు పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల



నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రాజశేఖర్ రెడ్డి వీరబ్రహ్మం వీర ప్రతాప్ మహేంద్ర యాదవ్ మాట్లాడుతూ నాగసాని పల్లె రెవెన్యూ పొలంలో 2000 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి ఆ భూములను స్థానిక నాగసానిపల్లె చుట్టుపక్కల గ్రామాల భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల చొప్పున కూటమి ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం భూ పంపిణీ అమలు చేయాలని కోరారు.అదేవిధంగా నాగసాని పల్లెలో 100 ఎకరాలు ఎస్టేట్లో నిర్మించుకున్నారు అడ్డదారిలో తప్పుడు పద్ధతిలో విద్యుత్ కనెక్షన్లు ట్రాన్స్ఫారాలు బిగించుకున్నారు వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఇతరరెవెన్యూగ్రామాలలోకూడాప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనాయి ఆ భూములను కూడా స్వాధీనం చేసుకొని గ్రామాలలో నిరుపేదల ఎస్సీ ఎస్టీ బీసీలకు భూ పంపిణీ అమలు చేయాలని కోరారు.జెడ్ హెచ్‌డిసి భూములు 50 సంవత్సరాల క్రిందట చెములూరు గాంధీనగర్ బాలానగర్ తదితర గ్రామాలలో 200 కుటుంబాలకు పైనే ఎకరంచొప్పునభూమిపంపిణీచేశారు కానీ పట్టాలు ఆన్లైన్లో రైతు భరోసా సౌకర్యాలు సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.

# గ్రామాల్లో ప్రజలకు పోలీస్ అవగాహన

ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్;** గ్రామాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చోరీలు బాల్య వివాహాలపై రాజుపాళెం ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు సోమవారం సాయంత్రం మండల కేంద్రమైన రాజుపాళెం వెంగళాయపల్లె సోమాపురం గ్రామాల్లో ప్రజలకు పలు అంశాలపై ఎస్ఐఅవగాహన కల్పించారు ప్రజలు వేరే గ్రామాలకు వెళ్ళినప్పుడు విలువైన ఆభరణాలు నగదు ఉన్నప్పుడు ఇంటి వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఏవైనాచోరీకిగురి కాకుండా ఉండేందుకు ప్రజల అప్రమత్తత అవసరమన్నారు బాల్యవివాహాలను అరికట్టితమపిల్లలనుమంచివిద్యాబుద్ధులు నేర్పించాలన్నారు ఉన్నత చదువులు చదివి ఇంటి వద్ద ఉన్నవారుఏవైనా ఉద్యోగ అవకాశాలు ఉంటే వెళ్లాలన్నారు గ్రామాల్లో చిన్న చిన్న వాటికి తగాధపడకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నారు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు పోలీసు వారికి తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాయక్ పాల్గొన్నారు

# ప్రజాఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపట్టాలి

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పిజీఆర్ఎస్ కు వచ్చిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశించారు.సోమవారం మదనపల్లె డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.భూ వివాదాలు,కుటుంబకలహాలు,సైబర్ నేరాలు తదితర సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించారు.సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించి,బాధితులకు న్యాయం అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

# గ్రామ శ్మశానానికి వెళ్లే దారేది?



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం డ్యాంకాన్ పల్లె పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో దాదాపు 100 రజక కుటుంబాలు నివసిస్తూ తమ కులవృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నారు.నాగిరెడ్డి పల్లె గ్రామానికి పూర్వకాలం నుండి సర్వే నెం. 3 సమీపంలో సుమారు 12 ఎకరాల శ్మశానవాటిక ఉంది. అక్కడే మా గ్రామస్తుల అంత్యక్రియలు నిర్వహిస్తూ వచ్చుచున్నారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు శ్మశాన భూమిని ఆక్రమించి, శ్మశానానికి వెళ్లే దారిని మూసివేసి కంచె ఏర్పాటు చేసినారు. దాంతో మాకు శ్మశానానికి వెళ్లే మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఈ విషయంపై తక్షణ విచారణ చేసి, ఆక్రమణలను తొలగించి, శ్మశానానికి సరైన రహదారి ఏర్పాటు చేయవలసిందిగా మైదుకూరు మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) రాజ నరేంద్రసింహ కు నాగిరెడ్డిపల్లె గ్రామ రజక కుటుంబాలు వినతి పత్రం సమర్పించారు.

# జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఘన స్వాగతం



**కలికిరి మేజర్‌న్యూస్ :** మొదటిసారి కలికిరికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీజనార్దన్ రెడ్డికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సోమవారం మదనపల్లి లో జరుగుతున్న రాజంపేట పార్లమెంట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అందులో భాగంగా ఉదయం కలికిరి కి విచ్చేసి అనంతరం నగిరిపల్లెలో ని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్వగృహానికి విచ్చేసారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన ఆత్మీయస్వాగతం పలికారు. తరువాత ఆయన ఆర్ శ్రీనివాస్ రెడ్డితో కలసి అన్నమయ్య జిల్లాలో టిడిపి పరిస్థితి, పార్టీ అభివృద్ధి పై కిషోర్ కుమార్‌రెడ్డితోచర్చించారు. అనంతరం ఆయన మదనపల్లెకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదల సంజీవిని సీఎం రిలీఫ్ ఫండ్

- పులివెందులలో 74 మందికి రూ. 40.96 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి అన్నారు. స్థానిక పులివెందుల టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి నియోజకవర్గానికి చెందిన 74 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 40,96,794 నలభై లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల తొంభై నాలుగు రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ప్రాణాంతక వ్యాధులు, ప్రమాదాల బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సంజీవని లాంటిదని ఆమె అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సకాలంలో ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు.ఆపత్కాలంలో తమను ఆదుకుని ఆర్థిక సాయం అందించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అలాగే తమకు అండగా నిలిచిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి , జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డికి ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించ చమర్తి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్;** సోమవారం నాడు ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరునందు పర్యటిస్తూ,వెంకటాయపల్లె ఓబులేసుని తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.అనంతరం పోటీలనువీక్షించేందుకు ప్రాంతం అంతా పండుగ వాతావరణంలా కిక్కిరిసిపోయింది.అంతకుముందు లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంటిమిట్ట మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దివ్యాంగ చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్
- జిల్లాస్థాయి వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు




**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక భవిత కేంద్రంలో చదువుతున్న చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్ లు కోరారు. కడపలోని స్కౌట్ హాల్లో జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగ విధ్యార్థులకు వివిధ ఆర్ట్, కల్చరల్ కాంపిటీషన్ పోటిలు నిర్వహించారు. ఈ పోటిల్లో స్థానిక భవిత కేంద్రానికి చెందిన కావ్యశ్రీ, సిద్దీక్, అక్షయ్, వెంకటతేజ లు ప్రథమ బహుమతి, రవళి ద్వితీయ బహుమతిని సాధించారు. అలాగే ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో అమ్మాజీ బహుమతి సాధించిందని భవిత కేంద్రం ఐఇఆర్పీ యశోద వెల్లడించారు. వీరి ప్రతిభను డిఇఓ షంషుద్దీన్, సమగ్రశిక్ష అధికారి ప్రేమంత్ కుమార్ అభినందించారు. దీంట్లో భాగంగా సోమవారం ఆ చిన్నారులను ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్ లు ప్రశంసించారు. ప్రతిభ కలిగిన చిన్నారులను మరింత ప్రేరణ సాధించే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సాకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పీ సుజాత, సిజీవి సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పార్టీ నేడు అధికారంలో ఉందంటే కార్యకర్తల కష్టమే

**- తెలుగుదేశం పార్టీకు పాలకొండ రాయుడు కుటుంబం చేసిన సేవలు మరువలేనివి - రాజంపేట పార్లమెంట్ అడ్డా తెలుగుదేశం గడ్డ.. నల్లారి**

**పీలేరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందంటే కేవలం క్రమశిక్షణ కలిగినకార్య కర్తలు కష్టాలను భరించి, అవమానాలను అధిగమించి, అధికారం కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి పట్టు కొమ్మలుగా ఎదురొడ్డి నిలబడడంతోనే మనం ఈ స్థాయిలో ఉండగలిగామని దేశంలో నమ్మకం, బలమైన కార్యకర్తలని తయారు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలోని రామ తులసి కళ్యాణ మండపంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సుగవాసి ప్రసాద్ బాబు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయనముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపన నుండి



స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు టీడీపీ కు చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎంపీగా గెలుపొంది పార్టీ పేరు, ప్రతిష్టలు నిలబెట్టి బలమైన నాయకుడిగా పేరు పొందారని స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు కుటుంబాన్ని గుర్తించి సుగవాసి ప్రసాద్ బాబును రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ప్రకటించడం హర్షనీయమని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పాలకొండ రాయుడుకుటుంబంతెలుగుదేశంపార్టీకి అహర్నిశలు చేసిన సేవలు, మరువలేని ఆ గుర్తింపుతోనే ఆకుటుంబాన్నిముఖ్యమంత్రిచంద్ర బాబు నాయుడు మరోసారి అవకాశమిచ్చి ప్రధాన పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికిఎన్నో పోరాటాలు చేసాం, అవమానాలుభరించాం,కేసులుపెట్టించు కున్నాము భయపడ కుండా పార్టీ ప్రతిష్టతను పెంచి అధికారంలోకి తెచ్చుకున్నాము ఇది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయనగుర్తుచేశారు. తెలుగుదేశంపార్టీకులమతాలు, పార్టీలకు అతీతంగాప్రతిష్టాత్మకంగాప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలు రాజంపేట పార్లమెంట్ పరిధిలో ప్రజల్లోకి తీసుకుపోతూ,ప్రజలకు వివరిస్తూ,పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఎమ్మెల్యే మరోసారి గెలుపొంది సత్తా చూపించాలన్నదే మన కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈప్రమాణస్వీకార మహోత్సవానికి రాజంపేటపార్లమెంట్‌పరిధిలోమంత్రులు, ఎమ్మెల్యేలు, అనుబంధ సంఘాలు, ప్రజా ప్రతి నిధులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ శిక్షణలో పాల్గొన్న కడప నగర అధ్యక్షులు సయ్యాద్ గౌస్ పీర్

**కడప టౌన్, మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీతో సహా పలువురు అగ్ర నాయకులతో కాంగ్రెస్ పార్టీ ట్రైనింగ్ కొనసాగింది. హైదరాబాద్ దగ్గరలోని వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ట్రైనింగ్ ప్రోగ్రాంలో నూతనంగా ఎంపికైన డీసీసీలకు ట్రైనింగ్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా నుండి ఏకైక నాయకుడు సయ్యద్ గౌస్ పీర్ ఎంపికయ్యారు. తన అనుభవాలను వివరిస్తూ వికారాబాద్ లో పది రోజులు జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి నిర్వహించవలసిన కర్తవ్యాలు ఏంటో, అలాగే డీసీసీలకు ఉన్న పరిధి ఏమిటో ట్రైనింగ్‌లో వివరించడం జరిగింది. జి.జి.జో ఫిట్నెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, క్లాసులు,శ్రమదానం వంటి కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ పార్టీ చరిత్ర వివరించడం జరిగింది, కాంగ్రెస్ విధి విధానాలు వివరంగా తెలియజేయడం జరిగింది. చాలామంది కాంగ్రెస్ అధినాయకులు అక్కడికి



రావడం వారి అనుభవాలను పంచడం లాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో ఉపయోగపడతాయి. ముఖ్యంగా మొదటి రోజు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పీసీసీ షర్మిలారెడ్డి వచ్చి ఎంతో ఉత్సాహపరుస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం జరిగింది. ఈ పది రోజుల కార్యక్రమంలో చివరి రెండు రోజులలో మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గారు విచ్చేసి క్లాసులు తీసుకోవడం జరిగింది, కాంగ్రెస్ బలోపేతంలో భాగంగా ఢిల్లీ నుండి గల్లీ వరకు డిసిసిలను అత్యుత్తమ కేడర్గా తీసుకొని వాటి విధి విధానాలు వివరించడం జరిగింది అంతేకాక అందర్నీ కలిసి శుభాకాం క్షలు తెలియజేయడంతో పాటు,అక్కడికివచ్చిన అందరి కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగామాట్లాడి వారితో ఫోటోలు తీసుకోవడం జరిగింది. ఆద్యాంతంఆహ్లాదకరంగా జరిగిన ఈ ప్రోగ్రాంభవిష్యత్తులో కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ నూతన ఉత్సాహంతో కడప జిల్లాలో కాంగ్రెస్ పురోగతికి తన వంతు కృషి చేస్తానని, రాబోయే ఎలక్షన్లలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం జరిగి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదల భూములకు పరిహారం చెల్లించాలి

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలో పంట పొలాలతో కళకళలాడుతున్న భూములను సోలార్ పవర్ ప్రాజెక్టు వారికి ఇవ్వడం బాధాకరమని భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సాంబశివరెడ్డి సోలార్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందుకు పనికిరాని పొలాలు ఇవ్వాలి కానీ పేదల కడుపు కొట్టి నోటికాడ కూడు తీసివేసినట్లుగా అని ఉండి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే క్రమంలో ప్రైవేట్ కంపెనీ వారికి ఆ భూములను అప్పగించటంసమంజసం కాద న్నారు. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ సభల ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి పేదలను గుర్తించి అసైన్మెంట్ కమిటీ ద్వారా ఇచ్చిన డి పట్టాలకు చెందిన భూములకు తక్షణమే పరిహారం చెల్లించి పనులు చేయాలని అలా ఒక



పైసా చెల్లించకుండా లబ్ధిదారుల భూములలో ఏ విధంగా పనులు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. డీ పట్టాలు ఉన్న లబ్ధిదారులకు పరిహారం చెల్లించకపోతే లబ్ధిదారులతో కలిసి న్యాయం కోసం న్యాయ శాఖను ఆశ్రయించి ప్రతి ఒక్కరికి న్యాయం కలిగే విధంగా కృషి చేస్తామన్నారు.

# ఆనంద నిలయంలో ఉచిత వైద్యశిబిరం

**వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించిన శ్రీ హోమియో కేర్ వైద్యులు**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత కాలంలో మానవాళి ఎదుర్కొంటున్న అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎంతో ఖర్చుతో కూడిన ఆరోగ్య ఖర్చులు,బాగా ఉన్నవారు సైతం వెలకట్టలేని అనారోగ్య పరిస్థితులు నేడు సమాజంలో ఎదుర్కొంటున్న కీలక పరిణామాలు. ఇది ఇలా ఉంటే ఎవరు లేని వృద్ధులు,ఆశ్రమ వాసులకు,తమవంతు సహాయంగా ఉండాలని శ్రీ హోమియోకేర్ వారు ధాత్రి ఫౌండేషన్ వారి కోరిక మేరకు ముందుకు వచ్చారు. స్థానిక మదనపల్లె నాదెండ్ల నారప్ప వీధికి చెందిన శ్రీ హోమియోకేర్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ధాత్రి నిలయం నందు నిర్వహించారు. ఇక్కడ నివసిస్తున్న 35మందివృద్ధులకు ఆరోగ్య సమస్యలను పరిక్షించి మందులను అందజేశారు. అనారోగ్య సమస్యలను పూర్తిగా నయం చేయడమే ధ్యేయంగా తగు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ నాదెండ్ల నారప్ప వీధి నందు శ్రీ హోమియో కేర్ హాస్పిటల్ ప్రారంభించి ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్‌లేని హోమియో చికిత్సను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్



జయశ్రీ డీహెచ్‌ఎం ఎస్,డీఎన్ హెచ్‌ఈ, డాక్టర్ అర్చన బీహెచ్‌ఎం ఎస్,శ్రీ హోమియో కేర్ ద్వారా ఇంత మంచి కార్యక్రమాన్ని అందిస్తున్నందుకు ధాత్రి నిలయం అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి శ్రీ హోమియో కేర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 35 మంది ఆనంద నిలయం వృద్ధులు,ధాత్రి బృందం,ఇంచార్జ్ చక్రపాణికొంతమంది బికేపల్లివాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిపై విశ్వాసం చూపిన వైద్యురాలు

**- ప్రజలకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ సాయిశ్రీ**



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని చింతపర్తి ప్రాదమికఆరోగ్య కేంద్రంలో ద్వితీయ వైద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ సాయిశ్రీ, ప్రభుత్వ వైద్యసేవలపై తనకున్న అపారమైన నమ్మకాన్ని కార్య రూపంలో చూపిం చారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఇది ఆమెకు రెండవ సంతానం. మొదటి ప్రసవం ప్రైవేటు ఆసుపత్రిలో జరిగినప్పటికీ, ఈసారి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకోవాలని ఆమె తీసుకున్న నిర్ణయం విశేషంగా నిలిచింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న ఆధునిక సదుపాయాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మరియు వైద్య సేవల నాణ్యతపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు డాక్టర్ సాయిశ్రీ తెలిపారు. విశ్రాంత తహసీల్దార్ అయిన తండ్రి,వ్యవసాయ అధికారి అయిన భర్త,ఇటువంటి కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ,తానే వైద్యాధికారిగా ఉండి కూడా ప్రభుత్వ వైద్యసేవలనే ఎంచుకోవడం ద్వారా డాక్టర్ సాయిశ్రీ ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలిచారు. ఆమె నిర్ణయం ప్రభుత్వ వైద్య రంగంపై ప్రజల్లోసానుకూలదృక్పథాన్నికలిగించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రథమ వైద్యులు డాక్టర్ జులేఖ బేగం,సిబ్బంది డాక్టర్ సాయిశ్రీ దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు అధికారులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల నుండి సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్న డాక్టర్ సాయిశ్రీ చర్య ప్రభుత్వ ఆసుపత్రులు కూడా సమానమైన, నాణ్యమైన సేవలు అందిస్తున్నాయనే సందేశాన్ని బలంగా చాటిచెప్పింది. ఆమె నిర్ణయం ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలపరిచే స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది.

# నేడుచంద్రగ్రహణం సందర్భంగా బ్రహ్మంగారి ఆలయం మూసి వేత

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం, చంద్రగ్రహణం సందర్భంగా మూసివేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వర చారి తెలిపారు. మంగళవారమునకు 03-03-26వ తేది 3.23 ఉంచి5.06 వరకు ఉంటుందని సదరు చంద్రగ్రహణం సందర్భంగా 03.03.2026 మధ్యాహ్నం 1:00 గంటల నుండి 04.03.2026 తేదీ ఉదయం 6:00 గంటల వరకు మఠం తలపులు మూసి ఉంచబడునని భక్తులకు మరియు పుర ప్రజలకు తెలియజేయడమైనది. ఈ సమయమున స్వామి వారి దర్శనము, సేవలు ఉండవు. 04.03.2026 తేదీ ఉదయం 6 గంటలతరువాత ఆలయము శుద్ధి, పుణ్యాహవాచనము, స్వామి వారికి విశేష అభిషేకం చేసిన తరువాత భక్తులకు దర్శనము, తీర్ధప్రసాద వితరణ జరుపబడునని మఠం మేనేజరు మరియు ఆలయ అర్చకులు , తెలియజేశారు.

# బిజెపి, టిడిపి, వైకాపాలు శనిగ్రహాలు

**- తులసిరెడ్డి ధ్వజం**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** బిజెపి, టిడిపి, వైకాపాలు రాష్ట్రానికిశని గ్రహాలని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం విలేకరు లతో మాట్లాడు తూ ఆ మూడు పార్టీలు రాష్ట్రానికి, రాయల సీమకుతీరనిద్రోహం చేశాయని మండిపడ్డారు. వీరికి రాయల సీమ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. శ్రీబాగ్ ఒప్పందం మేరకు రాజధాని లేదా హైకోర్టు రాయలసీమలో ఏర్పాటు చేయా ల్సిండగా ఆ పార్టీల కారణంతో ఏర్పాటు కాలేదన్నారు. ప్రత్యేకహోదా కూడా అమలుకాలేదని, రాష్ట్రం,రాయలసీమతీవ్రంగానష్టపోయినట్లు ఆవేదన వెలిబు చ్చారు. విభజన హామీలను అమలు చేయక అన్యాయం చేశాయన్నారు. వివిధ సాగునీటి,రైల్వే లైన్లపై కూడా చిత్తశుద్ధి లేవని ఆ పార్టీలపై విరుచుకుపడ్డారు.

# వసంత కాలంలో వచ్చే రంగుల పండుగ హోలి

నేడు హోలి పర్వదినం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** హోలీ అనేది రంగుల పండుగ, హిందువుల వసంత కాలంలో వచ్చే ఈ పండుగను భారతదేశంలోనే కాకుండా, నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటారు. భారతదేశంలోని పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లలో దీన్ని దోల్‌యాత్రా (దోల్ జాత్రా ) లేదా బసంత-ఉత్సబ్ ("వసంతోత్సవ పండుగ") అని అంటారు. హోలీ పండుగను బ్రాజ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మథుర, బృందావనం, నందగావ్, బర్సానాలలో ఘనంగా జరుపుకుంటారు. హోలీ పండుగ సందర్భంగా ఈ ప్రదేశాలు 16 రోజులు పాటు పర్యాటక కేంద్రాలుగా సందర్శకులతో చాలా రద్దీగా ఉంటాయి. దుల్‌హేతి, ధులండి, ధులెండి అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు హోలీ ఉత్సవ రోజున, ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్ళను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ ఘనంగా జరుపుకుంటారు. ముందు రోజున హిరణ్యకశ్యపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హోలిక దహన్ (హోలికను కాల్చడం) లేదా చోటీ హోలీ (చిన్న హోలీ) అని అంటారు. హిరణ్యకశిపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడు అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోలిక ఈ మంటలలో దహనమయ్యింది కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు. ఆంధ్ర ప్రదేశ్లో హోలిక దహన్‌ను కామ దహనం అని అంటారు. ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి లేదా మార్చి నెలల తదుపరి వారాల్లో వచ్చే చివరి ఫాల్గుణమాసము (ఫిబ్రవరి/మార్చి) (ఫాల్గుణ పూర్ణిమ), పౌర్ణమి రోజున జరుపుకుంటారు. కొన్ని రోజుల తరువాత, ఫాల్గుణ బహుళ పంచమి (పౌర్ణమికి ఐదవ రోజు) న పండుగ ముగింపున సూచిస్తూ రంగులతో రంగ పంచమి ఉత్సవాన్ని జరుపుకుంటారు.

ప్రాముఖ్యత....వైష్ణవములో, రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు, చాలా కాలం తపస్సు చేసి, తనను చంపడం ఇతరులకు దాదాపుగా అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. ఇతడిని "పగలు లేదా రాత్రి సమయంలో, ఇంటి లోపల లేదా బయట, భూమిపైన లేదా ఆకాశంలో, మనుషుల వలన, జంతువుల వలన, అస్త్రములు, శస్త్రములచే చావు లేకుండా వరాన్ని పొందాడు. దానితో అతడికి దురహంకారం పెరిగి, స్వర్గం , భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్ళని ఆరాధించడం మాని, తనను మాత్రమే పూజించాలని ఆజ్ఞాపించ దీనికి విరుద్ధంగా, హిరణ్యకశ్యపుడి సొంత పుత్రుడైన ప్రహ్లాదుడు, భగవంతుడైన విష్ణువుకు భక్తుడు. హిరణ్యకశ్యపుడు పలు మార్లు బెదిరించినప్పటికి, ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువుని ప్రార్థించేవాడు. ఇతడి నోటిలో విషం పోస్తే, అది అమృతంగా మారింది. ఏనుగులచే తొక్కించమని ఆదేశించినా అతనికి ఎటువంటి హాని జరగలేదు. ఆకలితో ఉన్న విష సర్పాలున్న గదిలో ఉంచినప్పటికీ జీవించ గలిగాడు. హిరణ్యకశ్యపుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరిగా, ప్రహ్లాదుడిని హిరణ్యకశ్యపుడి యొక్క సోదరి అయిన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు, ఎందుకంటే మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడం వలన ఆమెకి ఎలాంటి హాని జరగదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి, తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు మొదలైనప్పుడు అందరూ చూస్తుండగానే హోలిక శాలువా ఎగిరి పోవడం వలన ఆమె దహనం అవుతుంది ఆ శాలువా ప్రహ్లాదుడిని కప్పడం వలన అతడికి ఎటువంటి హాని జరగదు. హోలిక మంటల్లో కాలిపోవటం వల్ల మనం హోలీను జరుపుకుంటున్నాము.

సంప్రదాయక హోలీ...వసంత కాలంలో వాతావరణములో మార్పులు జరగటం వల్ల వైరల్ జ్వరం, జలుబు వస్తాయని ప్రజలు విశ్వసిస్తారు. అందుకని, సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషధముగా పనిచేస్తుందని అర్థం: సంప్రదాయముగా రంగులను నిమ్మ , కుంకుమ, పసుపు, బిల్వ లను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు.కొన్నిసార్లు గంజాయిను బట్టి కెనబిస్ సెటైవా ఒక ముఖ్యమైన పానీయము తండై లేదా భంగ్ను తయారుచేస్తారు. తడిగా రంగుల కొరకు, మోదుగ పుష్పములు రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు, అది ఔషధ లక్షణాలు కలగి ఉంటుంది. దురదృష్టకరంగా కొందరి వ్యాపార లాభాల కోసం పెరుగుతున్న రసాయన రంగుల ఉపయోగం హానికరంగా తయారయ్యింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

– అధికారులకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టర్ కోర్టు హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టరుతోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,ఏడి సర్వే భరత్ కుమార్,జి ఎస్ డబ్ల్యూ ఎస్.లక్ష్మీపతి ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు.జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని,ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు.అర్జీదారులతోనేరుగా మాట్లాడాలని,పెండింగ్‌ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్,నియోజకవర్గ,మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను ,గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల నుండి 285 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగాపరిష్కరించాలనిసంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా,మండల స్థాయి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మూడురోజులు కృష్ణంపల్లె ఉరుసు ఉత్సవాలు

రేపు బండలాగుడు పోటీలు – నిర్వాహకులు వెన్నపూస పుల్లారెడ్డి, వెన్నపూస చిన్న పుల్లారెడ్డి



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** నేటి నుంచి మూడు రోజులు కృష్ణంపల్లె గ్రామంలో జమలయ్య ఉరుసు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ వెన్నపూస పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి లు తెలిపారు.మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రా మంలో వెలసి ఉన్న శ్రీ జమాల్ వల్లి 143వ ఉత్సవాలు నేడు 3వ తేదీ నుంచి 3రోజుల పాటు నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉరుసు ఉత్సవాలలో భాగంగానేడు 3వ తేదీ గంధం, 4వ తేదీ ఉరుసు, 5వ తేదీ జియారత్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. కృష్ణంపల్లె గ్రామంలో వెలసిన శ్రీ జమాల్ వల్లి స్వామి ఎన్నో ఏళ్లుగా భక్తుల కోరికలు తీరుస్తుంటారనే నమ్మకం ఉంది. ఆయన పేరుతో ఆ గ్రామంలో ఎక్కువ మంది జమలయ్య, జమాల్, జమాల్ వల్లి అంటూ పేర్లను పెట్టుకుంటారు.దాంతో ప్రతి సంవత్సరం ఈ ఉరుసు ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. 3వ తేదీ గంధం నిర్వహించబడును తెలిపారు. 4వ తేదీన ఉరుసు ఉత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి 30వేలు,రెండవ బహుమతి 20వేలు, మూడవ బహుమతి 10వేలు, నాలుగవ బహుమతి 5వేలు, ఐదవ బహుమతి 2వేల 500రూపాయలు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే వెంకటేశ్వర నాట్యమండలి వారిచే సత్య హరిచంద్ర నాటకం కూడా ప్రదర్శిస్తున్నారు. 5వ తేదీన జియారత్ కార్య క్రమం ఉంటుందన్నారు. ఉరుసు సందర్భంగా 3, 4వ తేదీలలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ జమాలయ్య ఉరుసు ఉత్సవాలలో మైదుకూరు, ప్రొద్దుటూరు ,కమలాపురం, జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం,నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ చాగలమర్రి రుద్రవరం తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు.ఈ ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మిరవణి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో సోమవారం సాయంత్రం దేవస్థానం వారిచే స్వామి అమ్మవార్ల మిరవణి ఆలయం లోపల నిర్వహించారు. భక్తాదులందరూ స్వామి వారి యొక్క సేవలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహమును పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి.రమణ, ఆలయచైర్మన్ వంగలనారాయణరెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ మహిళలకు ఉచితంగా నేర్పించుట



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న గ్లోబల్ సర్వీస్‌ట్రస్ట్,నారీనైపుణ్యం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళలకు మాస్టర్ టైలర్ కోర్సులో ఉచిత శిక్షణను అందిస్తోంది. ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఈ శిక్షణలో 10 వేల రూపాయల విలువైన టైలరింగ్ మెటీరియల్స్, టూల్ కిట్, 25 వేల రూపాయల విలువైన ఇండస్ట్రియల్ కుట్టు మిషన్ ఉచితంగా ఇస్తారు. నియోజకవర్గంలో ఎవరైనా ఆసక్తి గల పేద మహిళలు మార్చి 4వ తేదీ ఉదయం 10 గంటలలోపు కార్యాలయంలో సంప్రదించాలని ట్రస్ట్ చైర్మన్ కె. పార్థసారధితెలిపారు.ఈ శిక్షణ రైల్వే కోడూరులో జరుగుతుందని తెలిపారు.

## చంద్రగ్రహణం సందర్భంగా నేడు ముక్తి రామలింగేశ్వర, హనుమత్ లింగేశ్వర ఆలయాల మూసివేత

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాహుగ్రస్త చంద్రగ్రహణం సంభవిస్తున్న నేపథ్యంలో మంగళవారం ముక్తి రామలింగేశ్వర స్వామి మరియు హనుమత్ లింగేశ్వర స్వామి ఆలయాల తలుపులు మూసివేయనున్నామని ఆలయ కమిటీసభ్యులు,అర్చకులుతెలిపారు.గ్రహణకాలంలో ఆలయ గర్భాలయాలను మూసి ఉంచడం అనాదిగా వస్తున్న ఆచారం.మంగళవారం ఉదయం 6:30 గంటలకు ఆలయాలు మూసి వేసి బుధవారం ఉదయం 6:30 గంటలకు సంప్రోక్షణ,శుద్ధికార్యక్రమాలఅనంతరంభక్తులనుదర్శనానికి అనుమతిస్తామని వివరించారు. అదే విధంగా చంద్ర గ్రహణం సందర్భంగా ఫాల్గున శుద్ధ పౌర్ణమిమంగళవారంసంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారిశాల) 3 వతేది మంగళవారం ఉదయం 11.00 గంటలకు మూయబడునని ఆర్యవైశ్య సభ ప్రతినిధులు తెలిపారు. తిరిగి 4 వతేది బుధవారము ఉదయం 5.00 గంటలకు అమ్మవారి పున: దర్శనం జరుగునని వివరించారు. కాగా వీటితో పాటు మిగిలిన ఆలయాలు కూడా నేడు మూసివేయనున్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో గౌర పౌర్ణమి మహోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలో రిలయన్స్ మార్ట్ వద్ద ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో నేడు స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో గౌర పౌర్ణమి మహోత్సవం నిర్వహిస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు నిరంజన్ గోవింద దాస్, వసుమన వెంకటేశ దాస్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ గత 5 సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో గౌర పౌర్ణమి మహోత్సవం, కృష్ణాష్టమి పర్వదినం నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ క్రమంలో ఈ సంవత్సరం మార్చి 3వతేదీ మంగళవారం గౌర పౌర్ణమి మహోత్సవం, దాదాపు 40,000 మందికి వెన్న లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం ఏర్పాటు చేశామని వివరించారు. స్త్రీ పురుషులకు విడివిడిగా అన్న ప్రసాద కేంద్రాలు 14 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకు ఎటువంటి బ్రాంచ్ లు లేవని, కేవలం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలో రిలయన్స్ మార్ట్ వద్ద మాత్రమే ఇస్కాన్ మందిరం వుందని స్పష్టం చేశారు.



# విద్యార్థి ఆత్మహత్యకి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– ఏఐఎస్ఎ కడప జిల్లా కో కన్వీనర్ దినేష్ కుమార్**



**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలోని నడింపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు పదవ తరగతి చదువుతున్న నరసింహులు అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని సోమవారం ఏ ఐ ఎస్ ఎ దినేశ్ కుమార్ కడప జిల్లా కో కన్వీనర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్కభద్రతనుబాధ్యతవహించాల్సిన దుస్థితి చూస్తే అధికారులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంతో ఎంత వ్యవహరిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. అదేవిధంగావిద్యార్థి ఉంటున్న వసతి గృహం ఆవరణం లోనే విద్యార్థిఆత్మహత్య చేసుకుంటూ ఉంటే అక్కడఉన్నవార్డెన్, సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని ఉందని అన్నారు. దశల వారీగా ఆత్మహత్యలు జరుగుతున్న అధికారులు ఎలాంటి రక్షణ సౌకర్యం కల్పించకపోవడం దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుండగా కానీఅధికారులుమాత్రం నిర్లక్ష్యంతోనే విద్యార్థులను మరణిస్తున్నారు. వెంటనే విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని సమగ్రవిచారణ చేపట్టి కారకులైన వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.



# హిందూ స్మశాన వాటికపై ప్రజాదర్బార్‌లో వినతి

కలికిరి మేజర్ న్యూస్ :హిందూ స్మశాన వాటికపై పీలేరు శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ప్రజా దర్బార్లో విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం నగిరిపల్లి నందు నిర్వహించిన ప్రజాదర్బార్లో కలికిరి మండలం మేడికుర్తి గ్రామానికి సంబంధించిన మునుస్వామి అనే సీనియర్ కార్యకర్త ఎమ్మెల్యే కి వినతిపత్రం అందివ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మునుస్వామి మాట్లాడుతూ మేడి కుర్తి గ్రామపంచాయతీలో హిందూ స్మశాన వాటిక ఆక్రమణకు గురైనందని కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణకు గురై హిందువులు ఎవరైనా చనిపోతే భూస్థాపనకు తావు లేక వెసులుబాటు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యేగా మీరు దయవుంచి పై స్మశాన వాటికను ఆక్రమణ నుండి విడిపించి హిందువులకు ఇవ్వాల్సిందిగా కోరినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పందిస్తూ సానుకూలంగా స్పందించి సంబందిత అధికారులకు ఆదేశాలు అందజేసినట్లు మునుస్వామి తెలిపారు.

# పిఆర్సీ కమిటీ వేయకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తాం

**– యుటిఎఫ్ జిల్లా శాఖ హెచ్చరిక**



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** 2023 జూలై నుండి అమలు కావలసిన 12వ పిఆర్ సి చైర్మన్‌ను 32 నెలలు గడిచినా ఇంతవరకు నియమించకపోవడాన్ని నిరసిస్తూ యుటియఫ్ ఆధ్యంలో ఏప్రిల్ 28న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 12వ పిఆర్సీ చైర్మన్‌ను నియమించినా, వారికి ఎలాంటి కార్యాలయాన్ని, సిబ్బందిని నియమించక పోవడంతో ఆయన రాజీనామా చేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సీ, సకాలంలో డిఏల విడుదల, ఆర్థిక బకాయిలు అన్ని చెల్లిస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడిచినా ఇప్పటి వరకు 12వ పిఆర్సీ చైర్మన్‌ను నియమించక పోవడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని తెలిపారు. యుటియఫ్ నవంబర్ లో చేపట్టిన మొదటి రణభేరి తరువాత ఒక డిఏ, ఇతర ఆర్థిక సమస్యలు కొన్ని పరిష్కారమైనా, పిఆర్సీ చైర్మన్ నియామకంపై ఎలాంటి ఊసే లేదని, ఫిబ్రవరి 17న రణభేరి 2.0 పేరుతో వేలాదిమంది ఉపాధ్యాయులు విజయవాడ కేంద్రంలో ధర్నా చేసినా ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సైతం పిఆర్సీ, ఐ.ఆర్., డిఏ, బకాయిల కోసం నిధులు కేటాయింపుగాని, ప్రసంగంలో ప్రస్తావనగాని లేకపోవడం విడ్డూరంగాఉందనివారువిమర్శించారు. నవంబర్ లో జరిగిన ఉద్యోగ సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి పిఆర్సీ విషయం నాకు వదిలి వేయండని చెప్పారని, అయితే బడ్జెట్ సమావేశాలలో ఈ అంశం ప్రస్తావిస్తారని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురు చూశారని, వారి ఆశ నిరాశే అయ్యిందని తెలిపారు. ఇంకా ఎంతకాలం ఉద్యోగులు సహనంతో ఉండాలో, కొత్త పిఆర్సీ కోసం ఎదురు చూడాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారి సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్న కనీస ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా ఉంటామని ఒకవైపు చెబుతూనే మరొకవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలు చెల్లింపు జాప్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు 12వ పిఆర్సీ చైర్మన్ నియామకంపై స్పష్టత ఇవ్వాలని, 29% ఐ.ఆర్.4 డిఏల చెల్లింపు, ఆర్థిక బకాయిలపై రోడ్ మ్యాప్, పాత పెన్షన్ అమలు, ఇహెచ్ఎస్ కార్డులపై స్పష్టత రాకుంటే యుటియఫ్ రణభేరి 3.0 పేరుతో దశలవారీ కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. మార్చి 24వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఒక రోజు నిరాహారదీక్ష, ఏప్రిల్ 1, 2 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాలలో కలక్టరేట్ల వద్ద రెండు రోజులు రిలే నిరాహారదీక్షలు, ఏప్రిల్ 15-19 తేదీలలో 5రోజులు విజయవాడలో రాష్ట్ర స్థాయి రిలే నిరాహారదీక్షలు చేపడతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే వేలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో ఏప్రిల్ 28న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్నినిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బడ్జెట్ సమావేశాలుముగిసేలోపు12వపిఆర్సీ చైర్మన్ నియామకం, ఇతర ఆర్థిక సమస్యల పరిష్కారానికై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, ట్రెజరర్‌కె. నరసింహారావు, జిల్లా కార్యదర్శులు జి.గోపీనాథ్, కె.సుధాకర్ కార్యవర్గ సభ్యులురామకేశవ పాల్గొన్నారు.

# సేవా రంగంలో అగ్రగామిగా నిలుస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

జమ్మలమడుగు మేజర్ న్యూస్: స్థానిక బెల్లల వీదిలో బండి చిన్న వెంకట నారాయణ అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, సుబహన్, నరేంద్ర కుమార్, కృప అగ్ని షరోన్ ట్రస్ట్ సభ్యుడు కిరణ్ కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 82972 53484, 9182244150. సంప్రదించ వలసిందిగా కోరారు.



# వికారాబాద్ లో కాంగ్రెస్ శిక్షణ శిబిరం,ఆత్మీయ సమ్మేళనం

**– రాహుల్,షర్మిలను కలిసిన అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో నూతన ఉత్తేజాన్ని నింపే దిశగా వికారాబాద్‌లో ఏఐసీసీ ఆధ్వర్యంలో సంగఠన్ సృజన్ అభియాన్ పేరిట జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం అట్టహాసంగా జరుగుతోంది. ఈ శిక్షణ శిబిరంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పాల్గొని,పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం కేవలం రాజకీయ శిక్షణకే పరిమితం కాకుండా,ఒక ఆత్మీయ కుటుంబ సమ్మేళనంగా సాగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా,పట్టణ అధ్యక్షులతోపాటు,వారి కుటుంబ సభ్యులను సైతం రాహుల్ గాంధీ,వై.ఎస్ షర్మిల ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఎలాంటి బేషజాలు లేకుండా వారితో మమేకమై,ఫొటోలు దిగడం పట్ల గాజుల భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ కలయికపై గాజుల భాస్కర్ హర్షం మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీ మరియు వైఎస్ షర్మిలతో కలిసి,తోటి అధ్యక్షుల కుటుంబ సభ్యులను పలకరించడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని,ఆయన పేర్కొన్నారు. అగ్రనేతలు తమను కేవలం పార్టీ నాయకులుగా కాకుండా,కాంగ్రెస్ కుటుంబంలో ఒకరిగా ఆదరించి,మమేకమవ్వడం పార్టీ శ్రేణుల్లో మరింత స్థైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపిందని ఆయన తెలిపారు. అట్టడుగు స్థాయి నాయకులను,వారి కుటుంబాలను అగ్రనేతలు స్వయంగా కలిసి,ఉత్సాహపరచడం ద్వారా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని అయన విశ్వాసం వ్యక్తం చేశారు.




# బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు

**– విద్యార్థులను అభినందించిన ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి**

సిద్ధవటం, మేజర్ న్యూస్; విద్యార్థిని విద్యార్థులు, పట్టుదల కృషి ఉంటే ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదగవచ్చని అటవీ క్షేత్ర అధికారి కళావతి తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం, లోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో సాధించిన బంగారు రజిత పథకాల అభినంద సభలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల పట్ల ఎంతో క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాబోధన అందించడమే కాకుండా విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండే విధంగా వారికి క్రీడారంగాలతోపాటు కరాటి నైపుణ్యత పెంపొందించి దేశస్థాయిలో 6 మంది విద్యార్థులకు బంగారు రజిత పథకాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం హర్షించదగ్గ విషయమని పథకాలను సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందించారు స్కూల్ కరస్పాండెంట్ వినోద్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల కృషి ఉంటే అన్ని రంగాలలో విజయం సాధించవచ్చు అని తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని దేశస్థాయిలో విద్యార్థులు బంగారు పథకాలు సాధించడం పట్ల విద్యార్థులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి..

### - అంగన్వాడీ సిబ్బంది ధర్నా - ఎంపీడీవో సుబ్బారెడ్డికి వినతి పత్రం

దువ్వూరు , మేజర్ న్యూస్ :అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,హెల్పర్ అసోసియేషన్, యూనియన్, హెల్పర్ యూనియన్ల ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు ధర్నా చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,వారు పలు నినాదాలు చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలి. పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్, రిలక్సేషన్ ఇచ్చి మెయిన్సంటర్లుగా మార్చాలి. గ్రాట్యూటి అమలుకు గైడ్ లేన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేదీ లేకుండా అందరికీ అమలుచేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలన్నారు.పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి.మే నెల అంతా వేసవి సెలవుల జీఓ వెంటనే ఇవ్వాలి. లబ్దిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచాలి. మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలి.ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. . ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అంగన్వాడీ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## కొలువుదీరిన టిడిపి రాజంపేట పార్లమెంట్ నూతన కార్యవర్గం

### - నాగూర్ వలి ఆధ్వర్యంలో ఘనసన్మానం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నూతన కార్యవర్గం కొలువుదీరింది.సోమవారం మదనపల్లె పట్టణంలోని రామతులసమ్మ కన్వెన్షన్ హాల్ నందు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,ఉపాధ్యక్షురాలు తలారి రాధమ్మలను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ కమిటీ కూర్పు అద్భుతంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలో అనుభవజ్ఞులను గుర్తించి ఈ కమిటీలో చోటు కల్పించారన్నారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ సరికొత్త పుంతలు తొక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రసంగం అద్భుతంగా ఉందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒంటికొండ వెంకటేష్,కొత్తిండ్లు దొరస్వామి నాయుడు,ఎం.వేమయ్య,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులనుఆశీర్వదించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్..!

బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్ నియోజకవర్గం, బద్వేల్ మున్సిపాలిటీ 22వ వార్డు లో సీనియర్ ప్రముఖ న్యాయవాది ఎలిచర్ల చంద్ర ఓబుల్ రెడ్డి గారి కుమారుడు శుభ సింహా రెడ్డి వినీత వివాహం కార్యక్రమంలో భాగంగా సోమవారం వారి నివాసానికి వెళ్లినూతన వధూవరులను ఆశీర్వదించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారా యణ రెడ్డిఆశీర్వదించారు. అనంతరం న్యాయవాది చంద్రబాబు రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ముప్పై ఏళ్ల పోరాటానికి ముగింపు..

### - కన్నీటి పర్వంతమైన తల్లిదండ్రులు
### - యువత అండ కానీ విధి వక్రీకరించింది
### - తల్లిదండ్రుల జీవిత యజ్ఞం చివరికి విషాదం

సంబేపల్లి మేజర్ న్యూస్ : ఆ తల్లిదండ్రుల పోరాటం చివరికి కన్నీటి గాధగా మిగిలింది 30 ఏళ్ల పోరాటానికి నేటితో ముగింపు పలికింది. పుట్టిన నాటి నుండి అనారోగ్యంతో బాధపడుతూ వయసు పెరిగిన శారీరక ఎదుగదలలో ఎలాంటి మార్పులు రాక తాము సంపాదించిన డబ్బులే కాక అప్పులు చేసి యువకుల అండతో కుమారుడు ఆరోగ్యం కోసం అప్పులు చేసిన చివరకు ఆ తల్లిదండ్రులకు కన్నీటి గాదే మిగిలింది.అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలం సంబేపల్లె గ్రామ కేంద్రంలోని పాండురాజులబండలో నివసిస్తున్న ఆర్.ఎం.పి. వైద్యుడు పి.బి. రమణ కుమారుడు రెడ్డి మణికంఠ జీవితం ఒక నిరంతర పోరాటగాథ. పుట్టిన నాటి నుంచి అనారోగ్యంతో బాధపడుతూ, వయస్సు పెరిగినా తగిన శారీరక ఎదుగుదల లేక బాధలను భరించాల్సి వచ్చింది.తన కుమారుడు ఆరోగ్యంగా మారాలని తల్లిదండ్రులు ముప్పై సంవత్సరాల పాటు చేసిన త్యాగం, కష్టం అపారమైనది. చేతిలో ఉన్న సంపాదనంతా ఖర్చు చేశారు. సంపాదించిన డబ్బు చాలకపోయేసరికి అప్పులు చేసి కూడా వైద్యం చేయించారు. రోజూ ఒక ఆశతో, కుమారుడు ఆరోగ్యం కుదుట పడుతుందనే నమ్మకంతో జీవితాన్ని ముందుకు నెట్టారు.



కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా మారాయి. అప్పులు కూడా చేయలేని స్థితిలో మణికంఠ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఆసుపత్రికి తీసుకెళ్లడం కూడా కష్టసాధ్యమైంది. చివరగా సంబేపల్లె యువత ముందుకు వచ్చి కుటుంబానికి అండగా నిలిచారు. రాయచోటికి చెందిన జిన్నా సేవా సంస్థ చైర్మన్ జిన్నా షరీఫ్ ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. వారి సహకారంతో ఆసుపత్రిలో చికిత్స అందించారు.ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆశపడ్డారు. కానీమార్చి 2వ తేదీ తెల్లవారుజామున మణికంఠ తన నివాసంలోనే కన్నుమూశాడు. కుటుంబ సభ్యుల ఆశలు క్షణాల్లో చిద్రమయ్యాయి. ముప్పై ఏళ్ల తల్లిదండ్రుల పోరాటం కన్నీటి ముగింపునకు చేరింది.

మణికంఠ ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు చేసిన త్యాగం, చివరి దశలో గ్రామ యువత చూపిన సహకారం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఈ సంఘటన మనుషుల మధ్య మానవత్వం, పరస్పర సహకారం ఎంత గొప్పవో గుర్తుచేస్తోంది. రెడ్డి మణికంఠ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆయన కుటుంబానికి పలువురు సానుభూతి తెలియజేశారు.

# నిబద్ధతకు మారుపేరు అబ్దుల్ ఖాదర్

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా సీనియర్ నాయకులు బద్వేల్ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన జి అబ్దుల్ ఖాదర్ వయోభారంతో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఈరోజు అమరుడైనారు కామ్రేడ్ అబ్దుల్ ఖాదర్. సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శిగా దాదాపు 35 సంవత్సరాల పైబడి పని చేశారని, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఉంటూ మాజీ ఎమ్మెల్యే శివరామిరెడ్డి హయాంలో జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేశారని, బద్వేల్ ప్రాంతంలో భూమికోసం భుక్తి కోసం శ్రామిక విముక్తి కోసం అనేక రైతాంగ పోరాటాలు నిర్వహించిన ఘనత కామ్రేడ్ అబ్దుల్ ఖాదర్ ది. బద్వేల్ నియోజకవర్గం రైతాంగానికి వరప్రసాద్వితమైన తెలుగంగ రిజర్వాయర్, గండికోట ప్రాజెక్టు పూర్తి చేయాలని అనేక పోరాటాలు నిర్వహించి చివరకు ఆమరణనిరాహార దీక్ష సైతం తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొంటూ ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా ఎన్ని అవకాశాలు వచ్చినప్పటికీ గడ్డిపోచతో సమానంగా తోసివేసి తను నమ్మిన సిద్ధాంతం కోసం నీతి నిజాయితీ నిబద్దతగా పనిచేసిన వ్యక్తి కామ్రేడ్ అబ్దుల్ ఖాదర్. పోరుమామిళ్ల నియోజకవర్గం లో భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి ప్రతి పేద దళిత వర్గాలకు ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ భూములు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం నిర్వహించారని, కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు గానే ఉంటూ పోరుమామిళ్ల పంచాయతీ బోర్డు ఉప సర్పంచ్ గా కూడా 11 సంవత్సరాలు పనిచేశారని, కమ్యూనిస్టు ఉద్యమంలో తొలితరం నాయకులలో ఎద్దుల ఈశ్వర్ రెడ్డి, ఎం శివరామిరెడ్డి లాంటి వారి యొక్క సరసన పనిచేశారని, ఈ ప్రాంతంలో కూడా అబ్దుల్ ఖాదర్ తిరుపతిరెడ్డి వ్యవసాయ కూలీల కోసం ఆ రంగాన్ని ఎంచుకుని జిల్లా



కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారని సిపిఐ శ్రేణులు గుర్తు చేశారు. బద్వేల్ ప్రాంతంలో అన్ని రాజకీయ పక్షాలతో సఖ్యతగా మెలిగి, ఏ ఒక్క రాజకీయ నాయకుడు నుండి విమర్శలు ఎదుర్కోనటువంటి ఏకైక వ్యక్తి అబ్దుల్ ఖాదర్. సంతాపం తెలియజేసిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, మాజీ జిల్లా కార్యదర్శి రాజకీయ విశ్లేషకులు టీ లక్ష్మీనారాయణ, వైసిపి మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి రాజీవ్ బాషా సి భాష కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎండి విజయ జ్యోతి అన్వర్ భాష తెలుగుదేశం పార్టీ నాయకులు కలవకూరి వెంకటరమణ సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ జకరయ్య సిపిఎంఎల్ పార్టీ జకరయ్య చంద్రశేఖర్ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి వీరశేఖర్ విజయలక్ష్మి ప్రొద్దుటూరు నాయకులు శివారెడ్డి, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్ మండల కార్యదర్శి రవికుమార్. ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ సఫా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు చార్జీలపై వికలాంగుల హర్షం

కలికిరి మేజర్ న్యూస్ :వికలాంగులకు ఇంద్రధనస్సు పథకం కింద ఉచిత బస్సు చార్జీలు కల్పిస్తూ జీవో నెంబర్ 21 విడుదల చేయడం పట్ల కలికిరి వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాలుగు రోడ్ల కూడలి గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో కి పూలమాల వేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సాధించడం అభినందనీయమని ఇప్పటికే పెన్షన్ల రూపంలో 6000 రూపాయలు ఇచ్చి ఆదుకుంటున్నాడని ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వికలాంగులకు ఎంతో సౌకర్యవంతమని ఆనందం వ్యక్తం చేశారు. వికలాంగులు అందరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగ సంఘం నాయకులు పాల్గొన్నారు.





## బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శివపార్వతి దేవి

### - శుభాకాంక్షలు తెలిపిన తోటి అధ్యాపకులు,సిబ్బంది

మదనపల్లె,మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన బాలకృష్ణమూర్తి స్థానంలో ఇదే కళాశాలలో పనిచేస్తున్న ఆర్థికశాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు ఆర్.శివ పార్వతి దేవికి ఇంటర్మీడియట్ అధికారులు ప్రిన్సిపాల్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో శివ పార్వతి దేవి సోమవారం బాధ్యతలను స్వీకరిస్తూ అన్నమయ్య జిల్లాలోని ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నటువంటి మన బాలికల జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకోవడం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని అదేవిధంగా నేను నా బాధ్యతలను కర్తవ్యం నిష్ఠతో నిర్వర్తిస్తానని మన కళాశాలకు,మన పట్టణానికి పేరు ప్రతిష్టలు తీసుకొస్తానని తెలియజేశారు.అదేవిధంగా మన కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అందరూ ప్రతి ఒక్కరూ చాలా చక్కగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని ఈ కర్తవ్యాన్ని ఇలానే మునుపటి లాగానే కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకోవడాన్ని మేము స్వాగతిస్తున్నామని మన కళాశాలకు మునుపట్టి లాగానే మేమందరం ఎంతో కృషి చేసి మంచి ఫలితాలు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేదానికి ప్రయత్నిస్తామని చెప్పారు.కామర్స్ అధ్యాపకులు పివి రమణ మాట్లాడుతూ శివపార్వతి దేవి కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ శివపార్వతి దేవి ఎంతో క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని కళాశాలలో విద్యార్థుల పట్ల కళాశాల అభివృద్ధి పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమానికి కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ నాయుడి కామ క్రీడలు ప్రపంచమంతా తెలిసిపోయాయి.!



కడప టౌన్, మేజర్ న్యూస్: బీఆర్ నాయుడి లో దైవ భక్తి , నైతిక విలువలు ఉంటే రాజీనామా చేయాలని కాంగ్రెస్ యువ నాయకులు వెన్నపూస మధు రెడ్డి అన్నారు.సోమవారం కడప లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక మహిళతో అసభ్యంగా, అనైతికంగా వ్యవహరించడం సిగ్గు చేటు.ఆ వీడియో లు ప్రపంచం మొత్తం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..పవిత్రమైన టీటీడీ చైర్మన్ హోదాలో ఉండి, తాను చేసిన నీచపు పనులను సమర్థించుకోవడానికి బీఆర్ నాయుడు తంటాలు పడుతున్నాడు. తక్షణమే కూటమి ప్రభుత్వం బిబీఆర్ నాయుడుని ని టీటీడీ చైర్మన్ పదవి నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు

## కార్మికుల హక్కులు నిర్లక్ష్యం చేస్తే పోరాటాలు తప్పవు

### యూనియన్ అధ్యక్షుడు కే.ఓబులేసు డిమాండ్



చెన్నూరు మేజర్ న్యూస్ : అసంఘటితరంగా మరియు భవన నిర్మాణ కార్మిక శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కే.ఓబులేసు ప్రభుత్వాన్ని కార్మికుల తరఫున గట్టిగా డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నా జిల్లాలోని ప్రభుత్వ అధికారులు కార్మిక చట్టాల్లో ఉన్న నిబంధనలను పట్టించుకోకుండా కార్మికుల భద్రత, హక్కుల విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆయన విమర్శించారు.లేబర్ కార్డులు మరియు వాటి రెన్యువల్ పేరుతో కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో చూపుతున్న శ్రద్ధ, కార్మికులకు చట్టపరంగా రావాల్సిన హక్కులు కల్పించడంలో కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది అత్యంత దురదృష్టకరమని అన్నారు.గత ప్రభుత్వాలు రోజువారీ కూలీ కార్మికులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని వారికి తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ రంగాల్లో పనిచేసే అధికారులు కార్మికుల పట్ల చిన్నచూపు చూడకుండా వారికి రావాల్సిన అన్ని హక్కులు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు.

కార్మికుల విషయంలో నిర్లక్ష్యం కొనసాగితే సహించబోమని హెచ్చరించిన ఆయన,వివిధ రంగాల కార్మిక సంఘాలను ఏకం చేసి కార్మిక చట్టాల్లో ఉన్న హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# మిట్స్ వర్శిటీలో సైబర్ దాడులు, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన

### - అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్,దక్షిణ భారత అధ్యక్షుడు డాక్టర్ జయవర్మ

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఇంటర్నేషనల్ రిలేషన్స్ సెల్ వారి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం సోమవారం ఆరోగ్యం మరియు శ్రేయస్సు,సైబర్ దాడులు మరియు సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్,దక్షిణ భారత అధ్యక్షుడు డాక్టర్ జయవర్మ.ఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్ మరియు సోషల్ మీడియాను అధికంగా వినియోగించడం వల్ల వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు.రీల్స్,షార్ట్స్,గేమ్స్ వంటి వాటిలో ఎక్కువ సమయం గడపడం వలన విలువైన సమయం వృథా అవుతుందన్నారు.అయితే మొబైల్‌ను సరైన విధంగా ఉపయోగిస్తే ప్రస్తుత వ్యవహారాలు,ఇంగ్లీష్ నైపుణ్యాలు,వ్యక్తిత్వాభివృద్ధి వంటి అంశాలలో ఉపయోగకరమైన అనేక యాప్స్ ద్వారా ప్రయోజనం పొందవచ్చని సూచించారు.ఇటీవలి కాలంలో ఆన్లైన్ లోన్ మోసాలు,ఫేక్ లింకులు,ఎస్ఎంఎస్‌లు, అనుమానాస్పద యాప్స్ ద్వారా సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.శారీరక మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టి,స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకుని ప్రణాళికతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్-ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయ లక్ష్మీ,అసిస్టెంట్ డీన్స్- ఫస్ట్ ఇయర్ బి.టెక్ డాక్టర్ కే.చంద్రమోహన్,డాక్టర్ సుబ్బారావు విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతుల భూములు సోలార్‌కు అప్పగిస్తే అడ్డుకుంటాం

### - వ్యవసాయ కార్మిక సంఘం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండలంలోని పరుగురాళ్లపల్లి, పాపిరెడ్డి పల్లె రెవెన్యూ పొలాల్లోని 176 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సోలార్ కంపెనీకి కేటాయించడం దుర్మార్గమని అదే రకంగా మొత్తంగా కేటాయించిన 600 ఎకరాల్లో అనేక అరటి తోటలు, జామ తోటలు కొబ్బరి తోటలు ఇతర పంట పొలాలు వందల ఎకరాల్లో ఉన్నాయని వీటన్నిటిని సోలార్ వారికి కేటాయించాలనుకోవడం దుర్మార్గమని వెంటనే ప్రభుత్వం సోలార్ కు కేటాయించిన భూములను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సానా గోవిందస్వామి, హరి, ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ లు డిమాండ్ చేశారు. సోమవారం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

400 ఎకరాల స్థలాన్ని సోలార్ కు కేటాయించడం సరైనది కాదని ఓ పక్క పేదలకు భూములు లేక అల్లాడుతుంటే మరోపక్క పేదలకు చెందాల్సిన భూములను ప్రైవేట్ కంపెనీ అయినా సోలార్ కు కేటాయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రైతులు అప్పులు చేసి పంటలు పండించుకొని పంట రాక, పెట్టిన పట్టుబడి రాక పంటపొలాల్లోనే రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదులుతున్నారని వారు అన్నారు. అలాంటి రైతులకు చెందిన భూములను నేడు ప్రభుత్వం సోలార్ కి ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. సోలార్ కు కేటాయించిన భూములను పరిశీలించడం కోసం గురువారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ ప్రాంతాల్లో పర్యటించడం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి పంటలు పండే భూములను, సాగులో ఉన్న భూములను, రైతులకు చెందిన భూములను సోలార్ కు ఇవ్వాలనే ఆలోచనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదలను, రైతులను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండి గురయ్య, చిన్నప్ప లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిపై విశ్వాసం చూపిన వైద్యురాలు

### - ప్రజలకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ సాయిశ్రీ

వాల్మీకిపురం,మేజర్ న్యూస్ : మండలంలోని చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ద్వితీయ వైద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ సాయిశ్రీ,ప్రభుత్వ వైద్య సేవలపై తనకున్న అపారమైన నమ్మకాన్ని కార్యరూపంలో చూపించారు.సోమవారం ఉదయం 10:30 గంటలకు పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చారు.ఇది ఆమెకు రెండవ సంతానం.మొదటి ప్రసవం ప్రైవేటు ఆసుపత్రిలో జరిగినప్పటికీ, ఈసారి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకోవాలని ఆమె తీసుకున్న నిర్ణయం విశేషంగా నిలిచింది.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న ఆధునిక సదుపాయాలు,నిపుణులైన వైద్య సిబ్బంది, మరియు వైద్య సేవల నాణ్యతపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు డాక్టర్ సాయిశ్రీ తెలిపారు.విశ్రాంత తహసీల్దార్ అయిన తండ్రి,వ్యవసాయ అధికారి అయిన భర్త,ఇటువంటి కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ,తానే వైద్యాధికారిగా ఉండి కూడా ప్రభుత్వ వైద్యసేవలనే ఎంచుకోవడం ద్వారా డాక్టర్ సాయిశ్రీ ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలిచారు.ఆమె నిర్ణయం ప్రభుత్వ వైద్య రంగంపై ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని కలిగించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రథమ వైద్యులు డాక్టర్ జులేఖ బేగం,సిబ్బంది డాక్టర్ సాయిశ్రీ దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు అధికారులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల నుండి సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్న డాక్టర్ సాయిశ్రీ చర్య ప్రభుత్వ ఆసుపత్రులు కూడా సమానమైన, నాణ్యమైన సేవలు అందిస్తున్నాయనే సందేశాన్ని బలంగా చాటిచెప్పింది.ఆమె నిర్ణయం ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలపరిచే స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది.



# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం భవిష్యత్తు కార్యాచరణ

## కృష్ణ జలాల పరివాహక ప్రాంతాలకు చంద్రబాబునాయుడు ద్రోహం – కడప నగర మేయర్ పాక సురేష్ విమర్శ

కడప క్రైమ్ మేజర్ న్యూస్: కృష్ణా జలాల పరివాహక ప్రాంతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ద్రోహం పైన కడప నగరంలోని మేడా కన్వెన్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పది జిల్లాలకు సంబంధించిన వైఎస్ఆర్సిపి నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగిందని కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ వెల్లడించారు. నగరపాలక సంస్థ లోని మేయర్ ఛాంబర్ నందు సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రాయలసీమ లెఫ్ట్ ఇరిగేషన్ కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. వైఎస్ఆర్సిపి శ్రేణులు చంద్రబాబునాయుడు చేస్తున్న ద్రోహం పైన భవిష్యత్తు కార్యాచరణ పైన పూర్తిగా చర్చించడం జరిగిందని. ఈ సమావేశం విజయవంతంగా పూర్తి అవ్వడానికి



సహకరించిన వైఎస్ఆర్సిపి జిల్లా నగర అనుబంధ విభాగ అధ్యక్షులు, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సమావేశం విజయవంతం కావడంలో తాము భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నా మని మేయర్ తెలిపారు.రాబోయే కాలంలో లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే అత్యంత లబ్ధి చెందే జిల్లా కడప జిల్లా కావున కడప నుంచి భవిష్యత్తు కార్యాచరణ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మేయర్గా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఇంటా బయట తనపై ఆరోపణలు చేస్తున్నారు. తాను సాధారణ కుటుంబం నుంచి మేయర్ గా ఎన్నికైనందున ఓర్వలేక పిపిపి మోడ్ ఇతరత్రా విషయాలపైన ఆరోపణలు చేయడం అనేక పరిణామాలు గురించి చర్చకు రావడం నిజంగా చాలా బాధాకరంగా ఉందని వాపోయారు.మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు నుంచి ప్రజా సమస్యలను పాలకవర్గం కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పైన కడప నగర అభివృద్ధి లో పెండింగ్లో ఉన్న సమస్యలను పూర్తి చేయాలని సంకల్పంతోనే ముందుకు పోతున్నామని గుర్తు చేశారు.

మా పాలకవర్గం కార్పొరేటర్లు ప్రజా సమస్యలు తీసుకు వచ్చినప్పుడు వాటిపైన చర్చించి సమస్యను పరిష్కరించాలని ముందుకు పోతున్నాం తప్ప ఎక్కడ వ్యక్తిగత అజెండా వంటిది లేదని నగరపాలక సంస్థ అభివృద్ధి కోసమే పాటుపడుతున్నామని మేయర్ అన్నారు. నగరంలోని వుక్కాయ పల్లె లో ఉన్న పాత డంపింగ్ యార్డ్ ను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో చెత్త దిబ్బగా ఉండకూడదని పర్యావరణంలో ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో డంపింగ్ యార్డ్ ను తొలగించి దాదాపుగా 30 కోట్ల రూపాయలతో 2014లో వరల్డ్ బ్యాంకు నిధుల తో సుందరమైన ఎకో పార్క్ ను నిర్మించారు,పార్క్ నిర్వహణ లేక దౌర్భాగ్యంగా తయారవడంతో వాటిపై దృష్టి పెట్టమన్నారు. మేయర్ గా ఎన్నికైన తర్వాత 15 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్య ఎకో పార్కు ను ప్రారంభించాలనే ఉద్దేశంతోనే త్వరితగతిన పనులు జరిగేలా అధికారులు ఆదేశించానన్నారు.తక్కువ వ్యవధిలోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నానని నాపై కొంతమంది దుష్ప్రచారం చేసి రాళ్లు వేసే ప్రయత్నం చేస్తున్నారని వారికి బెదిరే ప్రసక్తే లేదని మేయర్ హెచ్చరించారు. మార్నింగ్ విసిట్ లలో ఉన్న సమస్యలు పరిష్కారం కొరకు రాబోవు కాలంలో మా పాలకవర్గ సమయం పూర్తయినా కూడా అధికారుల పైన ఒత్తిడి తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు పూర్త చేసే విధంగా ముందుకు పోతామని మేయర్ పాక సురేష్ తెలియజేశారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి 21వ డివిజన్ ఇంచార్జ్ సుబ్బరాయుడు 30వ డివిజన్ కార్పొరేటర్ షఫీ పాల్గొన్నారు.

---

# ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి..

## మాజీ ఎమ్మెల్యే గండ్లూరు, వీర శివారెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలని ప్రజలను విస్మరించి నందుకే ప్రజలు 151 నుండి 11 సీట్లకే పరిమితం చేశారు. మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి తెలిపారు.సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన పోరాడటానికి అసెంబ్లీకి వెళ్లకపోవడం దుర్మార్గం అని ప్రతిపక్ష హోదని ప్రజలు ఇవ్వాలా తప్ప ప్రజల విశ్వాసం కోల్పోయి వారు ప్రతిపక్షం హోదా కోరడం మంచిది కాదన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తాం లేకపోతే అసెంబ్లీకి రాము అని చెప్పడం నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసగించడమే అన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంటే తప్ప ఓట్లు గెలిపించాలని ఓట్లేసి గెలిపించిన నాయకులు అసెంబ్లీ వెళ్లకుండా ప్రజా సమస్యలు చర్చించకుండా ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. ప్రజల పక్షన పోరాటాలు చేయలేని వారికి ఎమ్మెల్యే పదవులు ఎందుకని వైసీపీ ఎమ్మెల్యేలు ప్రోటోకాల్ అనుభవిస్తున్నారు తప్ప అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై ఎందుకు మాట్లాడలేకపోతున్నారా వారే సమాధానం చెప్పాలన్నారు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం చెందకపోతే జగన్ బెంగళూరు కే పరిమితమయ్యే వారని అన్నారు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాజశేఖర్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పనిచేశారని ఆ సమయంలో ప్రజల పక్షం నిలబడి పోరాటాలు చేశారని అనంతరం పాదయాత్ర చేసి ప్రజల గుండెల్లో శిరసాగి నిలిచి ముఖ్యమంత్రిగా గెలుపొందారున్నారు రాజశేఖర్ రెడ్డి కొడుకు ప్రజలకు ఏదో మేలు చేస్తారని గతంలో జగన్ ను ముఖ్యమంత్రిని చేస్తే ముఖ్యమంత్రిగా ప్రజల గురించి ఆలోచించకుండా 24 గంటలు మైన్స్ వైన్స్ మినరల్స్ వల్ల ఎంత ఆదాయం వస్తుందో నిద్ర లేకుండా ఆలోచించే వారిని అన్నారు, తాను బిజెపి పార్టీ చేరకుండా ఎంతోమంది కుట్రలు కుతంత్రాలు చేశారని అవి ఏమి బిజెపి అధిష్టానం ముందు పని చేయలేదన్నారు తాను త్వరలోనే బిజెపి కండువా కప్పుకోవడం ఖాయమని వీర శివారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి,,మోహన్ రెడ్డి, శివారెడ్డి పిచ్చిరెడ్డి, ఏవి రమణ తదితరులు పాల్గొన్నారు.

---

# మార్కెట్ యార్డ్కు నూతన దిశ,రైతుల అభివృద్ధే లక్ష్యం

## – రైతులకు అదనపు లాభం కొరకే మదనపల్లి మార్కెట్లో సంస్కరణలు

## – ఏఎంసీ ఛైర్మన్ జంగాల శివరామ్ రాయల్ స్పష్టం

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆసియాలోని అతిపెద్ద మదనపల్లి మార్కెట్ యార్డు అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎఎంసి చైర్మన్ జంగాల శివరామ్ అన్నారు.సోమవారం ఆయన మార్కెట్ యార్డ్ నందు విస్తృత పర్యటన చేసి రైతులు,మండి యజమానులు,వ్యాపారులు,కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడు వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి మార్కెట్ నందు ఎటువంటి సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యంగా మేము పనిచేస్తున్నామని,దీనికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో అభివృద్ధి చేసి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అలాగే ఇది వరకే మార్కెట్ యార్డు నందు మార్చి నెల 2 నుంచి ప్రతి మండి యజమాని చిన్న క్రేట్లను అందుబాటులో తేవాలని లక్ష్యంగా అందరికీ సూచించామని దీంతో 90 శాతం వరకు అందుబాటులోకి తెచ్చారని ఇది చాలా సంతోషకరమని అని తెలిపారు.చిన్నక్రేట్ల వినియోగం ద్వారా అందరికీ ఉపయోగం అని కాయలు నలిగి పోకుండా కాపాడటమే కాకుండా రవాణాకి సులభతరంగాను,లోడింగ్ సమయంలో కూలీలకు అధిక బరువు లేకుండా ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా టమోటో గ్రేడింగ్ కి ఎంతో ఉపయోగపడుతుందన్నారుఅదేవిధంగా చిన్నక్రేట్ల వినియోగంతో ట్రాఫిక్ ను పూర్తిగా నియంత్రించవచ్చున్నారు.ముఖ్యంగా మార్కెట్లో జాక్పాట్ విధానం రద్దుచేసి,15 కిలోల టమోటా క్రేట్లను తీసుకురావడం రైతులకు ఇది మంచి అవకాశమని ఆయన తెలిపారు.మార్కెట్ నందు నాణ్యమైన ధరలు కనిపించి అన్ని సౌకర్యాలు కల్పించడానికి మార్కెట్ కమిటీ యార్డ్ సిబ్బంది పనిచేస్తున్నామని తెలియజేశారు.రైతులకు,మండి యజమానులకు మార్కెట్ యార్డు లోపల ఎటువంటి సమస్య ఉన్న 24 గంటల్లోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఇక్కడ రైతులు టమోటాలు కర్ణాటక



కోలార్,శ్రీనివాసపురం,వడ్డిపల్లి వంటి ప్రాంతాలకు తీసుకునిపోతే అక్కడ రైతులకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని మదనపల్లి మార్కెట్లో ఈ పద్ధతులు తీసుకొచ్చామని తెలిపారు.మదనపల్లి చుట్టుపక్కల ప్రాంతాల రైతులు వర ప్రాంతాలకు పోకుండా మదనపల్లెకే కాయలు తీసుకొని కావాలని కోరారు.బయటపైన మదనపల్లి లోనే రూ.20 నుంచి రూ.30ల వరకు లాభాలు అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు.అలాగే మార్కెట్ యార్డ్ నందు ఆర్వో ప్లాంట్,మహిళలకు పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మాణం కోసం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.రాబోవు రోజుల్లో మదనపల్లి మార్కెట్ యార్డ్ ను మరింత అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నారని ఇది రైతులకు,మండి యజమానులకు, వ్యాపారస్తులకు శుభ సూచికమని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జగదీశ్,అభిలాస్,డైరెక్టర్లు పి.బాబు,లక్ష్మీపతి, సుబ్రమణ్యం రెడ్డి,మణి,జనసేన టౌన్ వైస్ ప్రెసిడెంట్ పురం నగేష్,జగదీశ్,చందు కుమార్ రెడ్డి,మండి యజమానులు మోహన్ రెడ్డి,నరేష్,జయరాం రెడ్డి,వర్మ,బాబు, వ్యాపారులురైతులు పాల్గొన్నారు.

---

# ఎత్తిపోతల పథకానికి కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగింపు

## – ఎగువపల్లి చెరువుకు నీటి విడుదల, రైతుల ఆనందం

లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని బి అండ్ తాతిరెడ్డిపల్లె ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ను అధికారులు బిగించి ఎగువపల్లి చెరువుకు నీటిని విడుదల చేశారు. గత కొంతకాలంగా ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో పంటలకు నీరులేక ఇబ్బందులు పడుతున్న రైతులు ఇప్పుడు నీటి విడుదలతో ఊపిరి పీల్చుకున్నారు.నీరు చెరువుకు చేరడంతో ఎగువపల్లి గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎగువపల్లి చెరువు నింపేకి దాదాపు 10 రోజులు పడుతుందన్నారు. అలాగే దిగువపల్లి, మురారి చింతల, గుణగణపల్లి చెరువు నిండేకి 40 రోజులు పడుతుందన్నారు. అలాగే కోమన్నూతల, మరియు కే.చెర్లోపల్లిగ్రామాల కు పోయేందుకు 40



రోజులు పడుతుందని రైతులు తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం పరిసర గ్రామాల సాగుకు ప్రధాన ఆధారంగా నిలుస్తోంది. రైతులు మాట్లాడుతూ తమ వినతికి స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వై . ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వై . ఎస్. అవినాష్ రెడ్డి రైతుల కష్టాలను గమనించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారని రైతులు తెలిపారు. కర్ణాటక నుండి ట్రాన్స్ఫార్మర్ తెప్పించి వెంటనే ఏర్పాటు చేసి నీటిని విడుదల చేయించడంతో రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు కూడా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలు తీసుకొని నీళ్లు విడుదల చేసినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపిన రైతులు.